
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
బుధవారం 26 నవంబరు 2025



అమరావతిలో ఆర్థికం



ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు సీఆర్డీఏ శ్రీకారం

- కార్యాలయాలు, నివాసాలకు 27.855 ఎకరాలు కేటాయింపు
- 28న బ్యాంకు, ఎల్ఐసీ, ఆదాయపు పన్ను కార్యాలయాలకు శంకుస్థాపన
- హాజరు కానున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్
- సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం సమీపంలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

గుంటూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా ప్రజారాజధాని అమరావతి ముస్తాబవుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) రాజధాని అమరావతిలో ప్రతిపాదిత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటును వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. పలు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు, ఇన్సూరెన్స్, ఇన్‌కం టాక్స్ వంటి పలు ప్రభుత్వ అనుబంధ ఆర్థిక కార్యాలయాల శంకుస్థాపన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆయా సంస్థల కార్యాలయాలు, ఉద్యోగుల నివాసాలకు అవసరమైన స్థలాల కేటాయింపును పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 28న ఆయా కార్యాలయ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరగనున్నట్లు సీఆర్డీఏ కార్యాలయం తాజాగా ప్రకటించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అమరావతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు సీఆర్డీఏ చేస్తోంది. అమరావతిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం సమీపంలోని బ్లాక్- 1 వద్ద జరిగే కార్యక్రమంలో, రాజధానిలో ఏర్పాటు కానున్న పలు బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేయనున్నారు.

మూడు విభాగాలుగా స్థలాల కేటాయింపు

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు పనుల్లో భాగంగా బ్యాంకులు, ఆర్థిక అనుబంధ సంస్థలకు కేటాయించిన స్థలాలను కార్యాలయాలు, సిబ్బంది వసతి, అనుబంధ సంస్థలు అనే మూడు విభాగాలుగా స్థలాలు కేటాయించారు. బ్యాంకులు, కార్యాలయ భవనాల నిర్మాణం కోసం 9.695 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. భారతీయ స్టేట్ బ్యాంకు, కెనరా, నాబార్డు, యూనియన్ బ్యాంకు సహా 12 బ్యాంకులు ఇక్కడ కార్యాలయాలను నిర్మించుకోనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ), లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ), ఆదాయపు పన్నుశాఖ వంటి కీలకమైన అనుబంధ సంస్థల కోసం 5.80 ఎకరాలు కేటాయించారు. సిబ్బంది వసతి, సంస్థాగత టౌన్‌షిప్ అభివృద్ధిని సులభతరం చేయడానికి వీలుగా నివాస స్థలాలకు 7.02 ఎకరాలు, ఆర్బీఐ వంటి అనుబంధ సంస్థల ఉద్యోగుల నివాసాలకు 4.54 ఎకరాలు, మొత్తంగా 11.56 ఎకరాలు నివాసస్థలాలను కేటాయించారు. మొత్తంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటులో భాగంగా అమరావతిలో మొత్తం 27.855 ఎకరాల స్థలం కేటాయించారు.

కేటాయింపు రకం	స్థలం (ఎకరాల్లో)
ప్రభుత్వ రంగ బ్యాంకులు	9.695
ప్రైవేటు బ్యాంకులు	0.80
అనుబంధ సంస్థలు	5.80
నివాస స్థలాలు(బ్యాంకు)	7.02
ఆర్బీఐ, ఎన్ఐపీసీఎల్	4.54

సాగు సిరులు

అన్నదాతల్లో ఆనందం

- ఆశాజనకంగా ధాన్యం దిగుబడులు
- మూడు జిల్లాల్లో 13.69 లక్షల టన్నుల అంచనా
- మద్దతు ధర ప్రకారం సుమారు రూ.3,243 కోట్ల ఉత్పత్తి

దిగుబడి ఇలా..

- పల్నాడు జిల్లాలో 1,40,643 ఎకరాల్లో వరి సాగైంది. జిల్లాలో 3,48,090 టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా.
- బాపట్ల జిల్లాలో 2,57,828 ఎకరాల్లో వరి సాగు కాగా 6,38,124 టన్నుల ధాన్యం దిగుబడి కానున్నది.
- గుంటూరు జిల్లాలో 1,55,005 ఎకరాల్లో వరి సాగు చేయగా 3,83,637 టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్‌లో వరి సాగు సిరులు కురిపిస్తోంది. సకాలంలో సాగర్, డెల్టా ఆయకట్టుకు ప్రభుత్వం పుష్కలంగా కృష్ణా జలాలను సరఫరా చేసింది. దీంతో గతంలో కంటే ఈసారి ముందస్తుగా రైతులు వరి సాగు చేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో అంచనాలకు మించి వరి సాగైంది. ధాన్యం దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూడు జిల్లాల్లో 5.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఎకరాకు ధాన్యం 30 నుంచి 35 బస్తాలకు వరకు దిగుబడి కానున్నది. సగటు దిగుబడి 33 బస్తాలుగా వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ ప్రకారం మూడు జిల్లాలో 13,69,851 టన్నుల ధాన్యం దిగుబడి కానున్నది. ఈ దిగుబడుల ఆధారంగా ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,369 ప్రకారం లెక్కిస్తే దాదాపు రూ.3,243 కోట్ల విలువైన ధాన్యం ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ధాన్యానికి మద్దతు ధర అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. ధాన్యం కొనుగోలు లక్ష్యాలు మొత్తం దిగుబడిలో 10 శాతం కూడా లేకపోవడం గమనార్హం. పల్నాడు జిల్లాలో వరి నూర్పిళ్లు పూర్తి చేసిన రైతులు దాళ్వాలో వరి సాగుకు సమాయత్తమయ్యారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు నారుమళ్లు సాగు చేపడుతున్నారు. ఈ ఏడాది కూడా రబీలో వరి సాగు పెరుగుతుందని అంచనా.





ధాన్యం బస్తాలు

నెల రోజుల్లో నూర్పిళ్లు పూర్తి..

ప్రస్తుతం ముమ్మరంగా నూర్పిళ్లు జరుగుతున్నాయి. అయితే తుపానుపై వాతావరణశాఖ హెచ్చరిక అన్నదాతలను వణికిస్తోంది. దీంతో పలు ప్రాంతాల్లో యంత్రాలతో రైతులు నూర్పిళ్లు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం కూడా ఎక్కడికక్కడ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాతావరణం అనుకూలిస్తే రానున్న నెల రోజుల్లో నూర్పిళ్లు పూర్తియ్యే అవకాశం ఉంది. పల్నాడు జిల్లాలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ధాన్యం దిగుబడి అవుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఎకరాకు 30 బస్తాలు దిగుబడి వస్తుండగా మరి కొన్ని ప్రాంతాల్లో 35 బస్తాలకు పైగా వస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.



వైసీపీ నేతలు ఆక్రమించిన స్థలం

జగనన్న స్థలాల అమ్మకం

- నో అబ్జక్షన్ పత్రాలతో వైసీపీ నేతల యత్నం
- పేదల భూముల్లో ప్రభుత్వాధికారులకూ పట్టాలు

గురజాలటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అధికారం కోల్పోయినా వైసీపీ నేతల మోసాలు మాత్రం ఆగడం లేదు. గత ప్రభుత్వంలో పేదల కోసం అంటూ ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లోని ఖాళీ స్థలాలను కొందరు వైసీపీ నేతలు ప్రస్తుతం అమ్మేస్తున్నారు. గతంలో పొందిన నో అబ్జక్షన్ పత్రాల ఆధారంగా సొమ్ము చేసుకుంటున్నారు. గురజాల పట్టణ పరిధిలోని జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలిచ్చిన తర్వాత సుమారు 30 సెంట్లు స్థలం ఖాళీగా ఉంది. ఆ స్థలంపై గతంలోనే కన్నేసిన వైసీపీ నేతలు నగర పంచాయతీ కార్యాలయం నుంచి నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందారు. పట్టాలు పొందడమే మిగిలి ఉండగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో పట్టాలు నిలిచిపోయాయి. జగనన్న కాలనీ పక్కనే నడికుడి - మాచర్ల హైవే వెళ్తుండటంతో స్థలాలకు డిమాండ్ పెరిగింది. దీంతో గతంలో పొందిన నోఆబ్జెక్షన్ పత్రాలను చూపుతూ ఆ స్థలాలు తమవేనని వాటిని అమ్ముకునే పనిలో వైసీపీ నేతలు పడ్డారు. కాగా గత ప్రభుత్వంలో కొందరు ప్రభుత్వ అధికారులు వైసీపీ నేతలకు సహకరిస్తూ జగనన్న కాలనీలో పట్టాలు పొందినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు విచారణ జరిపితే నేతల భూభాగోతం వెలుగులోకి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



గురజాలలోని జగనన్న కాలనీ

సీసీఐ నిబంధన మార్పునకు కృషి

- ఆందోళన వద్దన్న మంత్రి అచ్చెన్నాయుడు
- సత్తెనపల్లిలో సీసీఐ కొనుగోలు కేంద్రం పరిశీలన

సత్తెనపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పత్తి రైతులు ఎవ్వరూ ఆందోళన చెంద వద్దని, 18 శాతం వరకు తేమ ఉన్న పత్తిని కూడా సీసీఐ కొనుగోలు చేసేందుకు తాము కృషి చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సత్తెనపల్లిలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ పత్తి రైతుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 18 శాతం వరకు తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాశారన్నారు. కపాస్ కిసాన్ యాప్‌తో సీఎం యాప్ అనుసంధానం చేసి సమస్యలు తీర్చాలని అధికారులకు సూచనలు చేశామన్నారు. రైతులకు ఉపయోగపడేలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల పక్షాన ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 నెలల్లో రూ.300 కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పత్తి రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యదర్శి విజయసునీత, జేడీ కాకుమాను శ్రీనివాసరావు, నాయకులు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, నాగోతు శౌరయ్య, కోమటినేని శోభారాణి, మక్కెన మల్లికార్జునరావు, భీమినేని వందనాదేవి, బత్తుల వెంకటస్వామి, మన్నవ శారదాదేవి, ఆళ్ళ అమరేశ్వరరావు, మక్కపాటి రామచంద్రరరావు, బత్తుల నాగేశ్వరరావు, అంచుల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



పత్తిని పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు



మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు



ప్రార్థనలో పాల్గొన్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జవహర్, జంగా కృష్ణమూర్తి

విశ్వవ్యాప్త పండుగ క్రిస్మస్

- ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్
- మినీ క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విశ్వవ్యాప్త పండుగ క్రిస్మస్ అని, ఎన్నో ఏళ్ల క్రితమే మానవాళికి ఏసుక్రీస్తు శాంతి సందేశం అందించా రని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న తెలుగు బాప్టిస్టు చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి కృషి చేస్తున్నాయన్నారు. ఎంపీ మాట్లాడుతూ గత టీడీపీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. చర్చిల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. ఏసుమాల ధరించి వేళాంగిని మాత యాత్రకు వెళ్లే వారికి సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. తాను కూడా చదువుకునే రోజుల్లో చర్చికి వెళ్లే వాడినని, ఆనాటి గురువుల బోధనలతో క్రమశిక్షణ అలవర్చుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కేతుపల్లి వేదమణి, పిల్లి చెన్నారావు, మందా డేవిడ్, వర్ల రత్నం, కరుణాకర్, గుండాల ఆనంద్, చల్లగుండ్ల రూబెన్, కుక్కమూడి జార్జి తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత.. ప్రభుత్వ బాధ్యత

- స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పీడీ ఉమాదేవి

నరసరావుపేట రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళల భద్రత ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ, వారి రక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ మేనేజరు ఎం ఉమారాణి తెలిపారు. స్త్రీల హక్కుల పరిరక్షణ.. హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ (సత్తెనపల్లి) ఆధ్వర్యంలో స్త్రీల హక్కులు, చట్టాలు అనే అంశంపై మహిళలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసికంగా, శారీరకంగా మహిళలు, బాలికలు దృఢంగా ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో వాటిని పరిష్కరించుకో వాలన్నారు. చట్టాలు, హక్కుల గురించి మహిళలు తెలుసుకుంటే ఇబ్బందులు, సమస్యల నుంచి త్వరగా బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ నోడల్ అధికారి అరుణ, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, సభ్యుడు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పీడీ ఉమాదేవి, తదితరులు

పాతాళ గంగ. పైపైకి..



రబీ సాగుకు రైతులు సిద్ధం

- 3.5 మీటర్లలోనే భూగర్భజలాలు
- జిల్లాలో గతేడాది కంటే భారీగా పెరుగుదల

నరసరావుపేట రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కనికరించిన వరుణుడు.. విస్తారంగా కురిసిన వర్షాలతో జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాల మట్టాలు సమృద్ధిగా పెరిగాయి. పంటకుంటలు, చెక్ డ్యాంలతో పాతాళ గంగ ఉబికివస్తోంది. గతేడాది అక్టోబరు చివరి నాటితో పోలిస్తే జిల్లాలో భూగర్భజలాలు ప్రస్తుతం భారీగా పైకి వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాల్లో భూగర్భనీటి మట్టం 3.5 మీటర్లు పెరగడం విశేషం. జిల్లాలో అక్టోబరు చివరి వరకు భారీ వర్షాలతో సగటుకు మించి వర్షపాతం నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భూగర్భ జలవనరులశాఖ విడుదల చేసిన గణాంకాలను చూస్తే భూగర్భ జల మట్టాలు విశేషంగా పెరిగినట్లు తెలుస్తుంది. పట్టణ ప్రాంతాల్లో గణనీయంగా భూగర్భ జలాలు పెరిగాయి. భూగర్భజలాలు పెరగడంతో వేసవిలో తాగునీటికి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో భూగర్భ జలాలు 0 -3 మీటర్ల లోతులో 18 మండలాలు ఉన్నాయి. 3 - 8 మీటర్ల లోతులో 8 మండలాలు, 8 - 20 మీటర్ల లోతులో 2 మండలాలు ఉన్నాయి. బొల్లాపల్లి మండలం సెప్టెంబరులో 29.59 మీటర్ల లోతులో ఉండగా నవంబరులో అది 12.54 మీటర్లకు చేరింది. వెల్దుర్తి మండలం 28.76 నుంచి 19.39కి, యడ్లపాడు 28.76 నుంచి 19.39, మాచర్ల 11.46 నుంచి 4.86కు పెరిగాయి, దాచేపల్లి 8.59 నుంచి 7.13కు, మాచవరం 8.12 నుంచి 7.1కు, గురజాల 6.59 నుంచి 4.3కు, దుర్గి 5.78 నుంచి 3.19కు గణనీయంగా పెరిగినట్లు జిల్లా భూగర్భశాఖ అధికారి రాంబాలాజిరెడ్డి తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా పాతళ గంగపైకి ఉబికి వస్తుండటం. సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉంది. దీంతో రబీ సీజన్‌లో పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. దీంతో రబీలో కూడా పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రబీలో కూడా వరి పంటను లక్ష్యాలకు మించి సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ తెల్పింది.

చెక్‌డ్యాంలతో మేలు

పంటకుంటలు, వాగులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతున్నాయి. గత అక్టోబరులో జిల్లాలో సగటు భూగర్భ జలాలు 4.90 మీటర్ల లోతులో ఉండగా ఈ ఏడాది అక్టోబరు నెల చివరికి అది 3.5 మీటర్లకు పెరిగింది.

- కె.రాంబాలాజిరెడ్డి, జిల్లా భూగర్భశాఖ అధికారి



జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాలు



కారుణ్య నియామక పత్రం అందజేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, సీఈవో వీర్ల జ్యోతి బసు

గుంటూరు సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాల సందడి మొదలైంది. మంగళవారం పలువురికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో వీర్ల జ్యోతి బసు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఉద్యోగాల్లో చేరే వాళ్లు సీసీఏ నిబంధనలు తెలుసుకొని పనిచేయాలని అన్నారు. సీఈవో జ్యోతి బసు మాట్లాడుతూ, కష్టపడి పనిచేస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా క్రోసూరు ఎంపీపీ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా శ్రీనివాస్‌గౌడ్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్య క్రమం లో అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్‌పాల్, ఎ సెక్షన్ ఏవో రాజా రత్నబాబు పాల్గొన్నారు.

నిర్దేశించిన తేదీల్లోగా జీపీఎఫ్ వివరాలివ్వాలి

గుంటూరు (విద్య), నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో ఉద్యోగ, ఉపాధ్యాయుల జీపీఎఫ్ వివరాలు డీడీవోలు నిర్దేశించిన తేదీలోగా జడ్పీలో అందజేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీడీవోలు 2022 జనవరిలో తమ కార్యాలయంలో పనిచేసిన జడ్పీపీఎఫ్ చందా దారుల పే స్లిప్పులను అటస్టేషన్ చేసి గూగుల్ ఫాంలో అప్లోడ్ చేసి, కవరింగ్ లెటర్ ద్వారా జిల్లా ప్రజా పరిషత్ పీఎఫ్ విభాగంలో అందజేయా లని సూచించారు. పే స్లిప్పులను సొంతగా తయారు చేయరాదని చెప్పారు. నిధి పోర్టల్ నుంచి ఉద్యోగి ద్వారా డౌన్లోడ్ చేసే పే స్లిప్పులనే ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. పే స్లిప్పుల్లో ఉన్న వివరాలను గూగుల్ షీట్లో పొందుపరచాలని సూచించారు. ప్రతి జడ్పీపీఎఫ్ ఉద్యోగి, తన సీఎఫ్ఎంఎస్ నంబర్ ద్వారా నిధి పోర్టల్‌లో జనవరి 2022 పే స్లిప్పులు డౌన్లోడ్ చేసి అప్పటి డీడీవోలకు పంపాలని సూచించారు. నిర్దేశించిన తేదీలోగా ఆయా వివరాలు అందించాలని కోరారు.

నవశక్తి అమ్మవారి దేవాలయంలో చోరీ

● అమ్మవారి బంగారు ఆభరణాలు అపహరణ
● మూడు హుండీలలో నగదు దొంగతనం

పెదకాకాని, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని సమీపంలోని నవశక్తి అమ్మవారి దేవాలయంలో చోరీ జరిగింది. పెదకాకాని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పెదకాకాని సమీపంలోని నవశక్తి అమ్మవారు దేవాలయంలో సోమవారం రాత్రి యథావిధిగా ఆలయానికి ఆలయ పూజారి బాలాజీ శర్మ ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. మంగళవారం ఉదయం ఆయన తిరిగొచ్చి చూసేసరికి ఆలయ ప్రధాన ద్వార తలుపులు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా నవశక్తి అమ్మ వారి మెడలో నల్లపూసల గొలుసు, మంగళ సూత్రాలు, ముక్కుపుడకలు ఇలా మొత్తం 50 గ్రాములు బంగారాన్ని చోరీ చేసినట్లు గుర్తించారు. అలాగే హుండీలోని నగదు అపహరణకు గురైనట్లు తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని పోలీసులు తెలిపారు. క్లూస్ టీం అధికారులు వేలిముద్రలను సేకరించారు.



ఉద్యోగావకాశాలు

➡ గుంటూరు పరిసర ప్రాంతాల్లో ప్రముఖ పురుగు మందుల కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, జీతం : 15000+3000. సంప్ర॥ 9121469383.
AJG-249478

➡ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938.
AJG-239731

➡ ఉత్సాహవంతులైన Sales executives కావలెను. నరసరావుపేట, వినుకొండ, గురజాల, మాచర్ల, సత్తెనపల్లి, పెదకూరపాడు, చిలకలూరిపేట. మంచి జీతం + ఇన్సెంటివ్స్, వయస్సు : 35 లోపు. మరియు మండలాల వారిగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి, పల్నాడు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 7997018666
AJG-239130

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259783

స్థలం అమ్మకము

➡ గుంటూరు మహాత్మా గాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్-1 ఏరియాలో ఇండ్ల మధ్యలో 121 గజాలు స్థలం అమ్మకంనకు కలదు. సంప్రదించగలరు. సెల్ : 94949 64459
SPA-6260

CHANGE OF NAME

➡ నేను ATIKUR RAHAMAN, S/O ABDUL HAFEEZ, ఇంటి నెం.6-79, రసూల్ పేట, చందోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. నా పేరు ATIKUR RAHAMAN ను 26-11-2025 నుండి MOHAMMED ATIQUR RAHAMAN గా మార్చుకున్నాను.
AJH-3470

పోయినవి

డాక్యుమెంట్స్ పోయినవి

➡ ఈదర వెంకట నారాయణ S/o వెంకట్రావు, Door No.32-1-17/1A, సుల్తానాబాద్, తెనాలి.నాకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెంబర్స్ 3217/2013 , 154 / 2020. తెనాలి సుల్తానాబాద్ ఇంటి నుండి చెంచుపేట ఓవర్ బ్రిడ్జి దగ్గరకు వెళుతుండగా ది. 24-11-2025న నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. కావున ఎవరికైనా దొరికినచో 7893333163 కు తెలుపగలరు.
AJG-249477

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ళ - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 91103 23914
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 97048 67908
ప్రత్తిపాడు - 63004 34285
సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

పారా వెటర్నరీ చట్టం పై ప్రభుత్వానికి నివేదిక

● వృత్తిపర సమన్వయ సమావేశంలో నిర్ణయం

గుంటూరు సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పశు వైద్య విద్యను భ్రష్టు పట్టించే పారా వెటర్నరీ అండ్ అలైడ్ కౌన్సిల్స్ చట్టం- 2023 పై సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని నిర్ణయించారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ పీవీ లక్ష్మయ్య అధ్యక్షతన మంగళవారం వివిధ విభాగాలు, సంఘాల ప్రతినిధులతో జరిగిన వృత్తిపర సమన్వయ సమావేశంలో ఈ కీలక నిర్ణయం



సమావేశంలో మాట్లాతున్న కౌన్సిల్ చైర్మన్ పీవీ లక్ష్మయ్య, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు

తీసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఛైర్మన్ పీవీ లక్ష్మయ్య మాట్లాడుతూ, అప్పటి ప్రిన్సిపాల్ సెక్రటరీ మన్మోహన్ సింగ్ ఉద్దేశం ప్రత్యేక కౌన్సిల్ స్థాపన కాదని, విశ్వవిద్యాలయంపై భారాన్ని తగ్గించే విధంగా సిలబస్ తయారీ, కోర్సుల పర్యవేక్షణ, పరీక్షల నిర్వహణ కోసం సహాయక బోర్డ్ మాత్రమే అన్నారు. బోర్డు ఏపీ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ పరిధిలోనే పనిచేయాలన్నారు. దాని కూర్పులో పశుసంవర్ధక శాఖకు చెందిన అధికారులు, వైస్ చాన్సలర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్ ఉండాలని తెలిపారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాలని సమావేశం నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జె.వి.రామ్ మాట్లాడుతూ వెటర్నరీ ప్రొఫెషనల్ సంఘాల నేతలు, వెటర్నరీ కౌన్సిల్ రిజిస్ట్రార్ ఏ ఈశ్వరరావు, పారా వెటర్నరీ కౌన్సిల్ కార్యదర్శి బేబీ రాణి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సంఘం, పశుసంవర్ధక శాఖ అధికారుల సంఘం, వెటర్నరీ అసిస్టెంట్స్ సంఘం, పారా వెటర్నరీ ప్రతినిధులు, ఇతర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదం

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు
● కృష్ణవేణిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నరసరావుపేట టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి, క్రమశిక్షణకు దోహదపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆచార్యా నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ, క్రీడలలో రాణిస్తే చదువులోను రాణిస్తారని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కృష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడలకు ప్రాధాన్యమిచ్చి యూనివర్సిటీ స్థాయిలో క్రీడాకారులను తయారు చేస్తుందన్నారు. ప్రతి ఏడాది యూనివర్సిటీ స్థాయిలో టోర్నమెంట్లు నిర్వహిస్తామన్నారు. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే, యూనివర్సిటీ పతకాన్ని రెక్టార్ రామినేని శివరామప్రసాదు, కళాశాల పతకాన్ని ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకటరావు ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి, సర్వీసు చేసి అరవిందబాబు టోర్నమెంటును ప్రారంభించారు. మొదటి రోజు చెబ్రోలు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీపై విక్టరీ డిగ్రీ కాలేజ్, పీఎన్‌సీ అండ్ కేఆర్ కాలేజ్‌పై బాపట్ల బీఏసీఎస్, ఎస్కేఆర్‌బీఆర్‌పై ఏఎన్‌యూ జట్టు, వాగ్దేవి డిగ్రీ కళాశాలపై గుంటూరు టీజేపీఎస్, విద్యా



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే అరవిందబాబు

కేంద్రంపై కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, యూనివర్సిటీ రెక్టార్ రామినేని శివరామప్రసాదు, టోర్నమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ ఈదర ఆదిబాబు, పాతూరి శ్రీనివాసరావు, గిరి శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరులో పారదర్శకత పాటించాలి

● డీసీసీబీ ఛైర్మన్ మక్కెన

గుంటూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు శాఖల్లో రైతులకు రుణాల మంజూరులో పారదర్శకత పాటించాలని మాజీ ఎమ్మెల్యే, ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సూచించారు. గుంటూరు బ్రాడీపేటలోని ఎన్టీఆర్ సహకార భవన్ లో మంగళవారం డీసీసీబీ శాఖల మేనేజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మల్లికార్జునరావు ఆయా శాఖల్లో బకాయిలు, డిపాజిట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బ్యాంకులో డిపాజిట్లను పెంచేలా కృషి చేయాలని కోరారు. రైతులకు రుణాల మంజూరులో ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. బకాయిల వసూళ్లలో మరింత దృష్టి సారించాలని అన్నారు. సమావేశంలో సీఈవో వీవీఎస్ ఫణికుమార్, పలువురు మేనేజర్లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు

పరీక్ష ఫీజులు ఆన్‌లైన్‌లో చెల్లించొచ్చు : డీఈవో



డీఈవో చంద్రకళ

నరసరావుపేట టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజులను విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చని పల్నాడు డీఈవో ఎల్.చంద్రకళ మంగళవారం తెలిపారు. ఏదైనా ఏపీ ఆన్‌లైన్ సేవా కేంద్రం లేదా ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే ద్వారా నేరుగా చెల్లించవచ్చని చెప్పారు. ఆలస్య రుసుం లేకుండా డిసెంబరు 1 నుంచి 10వ తేదీ వరకు, రూ 25 ఆలస్య రుసుంతో డిసెంబరు 11 నుంచి 12 వరకు, రూ 50 ఆలస్య రుసుంతో డిసెంబరు 13 నుంచి 15వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పదో తరగతి థియరీ ఒక్కో సబ్జెక్టుకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.5, పరీక్ష ఫీజు రూ.95తో కలిపి రూ 100 చెల్లించాలన్నారు. ఇంటర్మీడియేట్ థియరీ ఒక్కో సబ్జెక్టుకు రూ.5, రిజిస్ట్రేషన్ ఫీజు, పరీక్ష ఫీజు రూ.145తో కలిపి రూ.150 చెల్లించాలన్నారు. ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ ఒక్కో సబెక్టుకు రూ.5, రిజిస్ట్రేషన్ ఫీజు, పరీక్ష ఫీజు రూ.95తో కలిపి రూ.100 చెల్లించాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొంది 2025 ఆగస్టు 31 నాటికి ఎస్ఎస్‌సీ అభ్యర్థులు 14 సంవత్సరాలు, ఇంటర్మీయేట్ అభ్యర్థులు 15 సంవత్సరాలు నిండినవారు మాత్రమే పరీక్ష ఫీజు చెల్లించటానికి అర్హులన్నారు. గతేడాది పరీక్షకు హాజరై తప్పిన అభ్యర్థులు, హాజరు కాని అభ్యర్థులు అర్హులన్నారు. పరీక్ష రుసుంను ఏపీటీ ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చన్నారు. డీడీ, చలానా రూపంలోనూ స్వీకరిస్తామని అన్నారు. ఏపీవోఎస్ఎస్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఏపీఓపెన్‌స్కూల్ డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్‌లోని పెమెంట్ గేట్‌వే ద్వారా, నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డులతో చెల్లించవచ్చని చెప్పారు. దివ్యాంగులకు పరీక్ష ఫీజు లేదని తెలిపారు. ఒక సబ్జెక్టుకు కట్టిన రుసుం మరొక సబ్జెక్టుకు బదలాయించమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నియమావళికి భిన్నంగా అభ్యాసకుడు రెండు వేర్వేరు అధ్యయన కేంద్రాలలో అనుచిత ప్రవేశం పొంది, రెండు కేంద్రాలలో పరీక్ష రుసుంను చెల్లిస్తే ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ప్రవేశాలను రద్దు చేస్తామని, చెల్లించిన పరీక్ష రుసుం వాపసు ఇవ్వమని డీఈవో వెల్లడించారు.

బోగస్ బిల్లులపై విచారణ

● సాంఘిక, సంక్షేమశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గుంటూరు (విద్య) నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కళాశాల వసతి గృహాల్లో నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టకుండా బోగస్ బిల్లులు పెట్టి నిధులు డ్రా చేసిన వ్యవహారంపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. సాంఘిక సంక్షేమ శాఖ డైరెకరేట్ నుంచి ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నెల ఆరో తేదీన ఆంధ్రజ్యోతిలో "తినకుండానే కడుపు నిండింది"అనే శీర్షికతో కథనం వెలువడిన విషయం తెలిసిందే. మున్సిపల్ ట్రావెల్స్ బంగ్లా సమీపంలో ఉన్న రెండు కళాశాలల హాస్టల్‌లో ఇద్దరు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు బోగస్ బిల్లులు పెట్టి రూ.45లక్షల నిధులు డ్రా చేశారని, దీనికి సాంఘిక సంక్షేమశాఖలోని ఉన్నతాధికారి ఒకరు సహకారం అందించారని ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా ఏడో తేదీన "సంక్షేమంలో సంక్షోభం" అనే శీర్షికన సాంఘిక సంక్షేమ శాఖలో అక్రమాలపై, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల నిర్లక్ష్యంపై ఆంధ్రజ్యోతిలో మరో కథనం వెలువడింది. ఆయా కథనాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నివేదిక అందజేయాలని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ లావణ్య నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందుకు డిప్యూటీ డైరెక్టర్ స్థాయి అధికారి కె.శ్రీనివాస శిరోమణికి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



సంక్షేమంలో సంక్షోభం

● విద్యార్థులను పట్టించుకోని అధికారులు
● ఓ విద్యార్థిని అదృశ్యం..
● నెలరోజుల తర్వాత గుర్తింపు

సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయం

ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

ఏఎన్‌యూలో వర్క్‌షాప్ బ్రోచర్ ఆవిష్కరణ



బోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ గంగాధరరావు, రెక్టార్ శివరాం ప్రసాద్ తదితరులు

ఏఎన్‌యూ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న హ్యాండ్సం పవర్ బీఐ వర్క్ షాప్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఉపకులపతి ఆచార్య కె.గంగాధర రావు, రెక్టార్ శివరామ్ ప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ వర్క్ షాప్ ఈ నెల 26 నుంచి 29 వరకు నాలుగు రోజుల పాటు జరుగుతుందని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండీ తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. ఈ వర్క్ షాప్‌నకు గోయింగ్ సొల్యూషన్స్, మైక్రోసాఫ్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ లింగరాజు, అసిస్టెంట్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎమ్ గోపీకృష్ణ డాక్టర్ డి.చంద్రమౌళి, డేటా సైన్స్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.చైతన్య సీఎస్‌సీ ఎంఐఎల్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.సతీష్ కుమార్, సైన్స్ కళాశాల సీఎస్‌సీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.లావణ్య, స్టాటస్టిక్స్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.శ్రీనివాసరావు, ఎగ్జామ్స్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ బ్రహ్మాజీరావు, మహాత్మ జ్యోతిరావు పూలే చైర్ పర్సన్ త్రిమూర్తి రావు తదితరులు పాల్గొన్నారు.

12 మంది గంజాయి విక్రేతల అరెస్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ జగదీష్

మాచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గురజాలలోని పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న 12 మందిని మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 4 కేజీలు గంజాయిని, 6 హాషిష్ ఆయిల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని వారు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న చల్లా పెద్ద ఆంజనేయులు, చల్లాదేవి, చల్లా శివనాగరాజు, మాధవి, మంజుల లక్ష్మి, కొమెర రమణ, దేరంగుల శరత్‌ప్రసాద్, వేముల శ్రీనివాసరావు, షేక్ అహ్మద్, వెంకటేశ్వర్లు, గాలేటి వెంకటేశ్వర్లు, గరిగంటల వెంకటేశ్వర్లును అరెస్ట్ చేశామన్నారు. వీరు ఒరిస్సా నుంచి గంజాయిని కొనుగోలు చేసి తీసుకొస్తున్నారన్నారు. వీరికి అండగా నిలిచి గంజాయి సప్లయి చేసే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామన్నరు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మాచర్ల రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన మండలంలోని కంభంపాడు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. నాగార్జున సాగర్ కుడి కాలువలో ముళ్ల కంపకు మహిళ మృతదేహం తగిలి ఉండడంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ ఎస్ఐ సంధ్యారాణి సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని, సమాచారం తెలిసిన వారు రూరల్ పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని ఎస్ఐ సంధ్యారాణి కోరారు.

టీడీపీ సీనియర్ నేత చేర్రెడ్డి కృష్ణారెడ్డి మృతి



చేర్రెడ్డి కృష్ణారెడ్డి (ఫైల్‌ఫొటో)

రెంటచింతల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెంటాలకు చెందిన నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, సీనియర్ టీడీపీ నేత చేర్రెడ్డి కృష్ణారెడ్డి మంగళవారం మృతిచెందారు. కొంత కాలంగా అస్వస్థతతో బాధపడుతున్నారు. కృష్ణారెడ్డి సతీమణి రామలక్ష్మి రెంటచింతల సొసైటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. కృష్ణారెడ్డి మృతి పట్ల గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం మంగళవారం నాటికి 582.60 అడుగులు ఉంది. ఇది 290.51 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4,160 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 12,586 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 28,046 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పశ్చిమడెల్టాకు 3711 క్యూసెక్కులనీరు

దుగ్గిరాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకు 3,711 క్యూసెక్కుల నీటిని మంగళవారం విడుదల చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్‌చానల్‌కు 212 క్యూసెక్కులు, రేపల్లెకాల్వకు 558 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 57 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 89 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 2280 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం 43.06 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 3,600 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 1600 క్యూసెక్కుల నీరు, లీకుల ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

నేడు గుంటూరు ఐటీఐ కళాశాలలో జాబ్ మేళా

గుంటూరు (విద్య), నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఐటీఐ కళాశాలలో బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సాయి వరప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగ అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరుకావచ్చని వెల్లడించారు. ఇతర వివరాలకు 9866366187 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

పీఎస్‌ల సంక్షేమ సంఘం కార్యదర్శిగా సిరిపురం హరి



యడ్లపాడు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పంచాయితీ కార్యదర్శుల (పీఎస్) సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా చిత్తూరు జిల్లా పలమనేరు మండలం సముద్రపల్లె పంచాయితీ కార్యదర్శి సిరిపురం హరి ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన యడ్లపాడులో పంచాయితీ కార్యదర్శుల సంక్షేమ సంఘ సమావేశం మంగళవారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిరిపురం హరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన హరి మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి, పంచాయితీ కార్యదర్శుల సంక్షేమానికి కృషిచేస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.సాంబశివరావు, టి.మోహన రావు, ఇ.శంకరరావు, షేక్ ఫాతిమాబి, షేక్ రమీజ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు ఎం.వెంకటకిషోర్, గోపాలకృష్ణ, జి.భాస్కరరావు, వై.సంధ్యారాణి, యం.వెంకటేశ్వర్లునాయక్, షేక్ ఖ్వాజా కుతుబుద్దీన్, సీహెచ్‌వీఎస్ ప్రసాద్, డి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	117, 124, 136
చికెన్ విత్ స్కిన్(కిలో)	222.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	232.00

50,502 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 51,138 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 50,502 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 9,315 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	11000	14000
334	10000	17700	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	11500	15800	334	11500	17800
273	----	-----	నెంబరు. 5	11500	16300
341	10500	17500	273	---	----
4884	----	----	341	11500	18000
సూపర్ 10	----	----	4884	12000	14000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15600	తేజ	11000	15400
షార్క్-1	----	----	బ్యాడిగి	11500	18200
బ్యాడిగి	11000	18000	దేవనూరు డీలక్స్	10500	16800
దేవనూరు డీలక్స్	11000	17000	తాలుకాయలు	5000	8500

నేడు బాలికలకు ఉచిత సైకిళ్లు పంపిణీ

పిడుగురాళ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వీకే యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పిడుగురాళ్ల పరిధిలోని 10 ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులకు ఆర్థిక చేయూత, రూ.25 లక్షలు విలువ చేసే సైకిళ్లను బాలికలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జానకి రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ హాజరుకానున్నట్లు చెప్పారు.

నేడు మాచర్లలో ప్రజా దర్బార్

మాచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో బుధవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకోరాదలచిన వారు అర్జీతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్‌ను జతచేయాలని సూచించారు.

రైతన్నల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు

అమరావతి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతన్నల సాగుబడిలో ఆధునిక విధానాలను అమలు చేసి వారిని రాజును చేసే లక్ష్యంతో ప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తోందని ఏవో అహ్మద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధరణికోట గ్రామంలో వ్యవసాయశాఖ సిబ్బందితో కలసి రైతన్నల ఇంటింటికి తిరుగుతూ సాగునీరు, డిమాండ్ ఆధారిత పంటలు, సాగుకు టెక్నాలజీ, ఫుడ్ ప్రోసెసింగ్, సాగుకు ప్రభుత్వ మద్దతు, పాడిపరిశ్రమ ప్రోత్సాహం, తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించినట్లు ఏవో తెలిపారు.

నేడు వంద రోజులు వంద గ్రామాల కార్యక్రమం

క్రోసూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రోసూరు మండలం బయ్యవరంలో బుధవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొనే వంద రోజులు వంద గ్రామాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు మొగల్ జాన్ తెలియ జేశారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ, టీడీపీ నాయకులను కలవటం, గ్రామ సచివాలయాల సందర్శన, పాఠశాలల సందర్శన తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు.

తాడువాయిలో కంది పంట పరిశీలన

అచ్చంపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కంది పంటకు ఆకు పచ్చ పురుగు, పూత పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కేవీ శివారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాడువాయి గ్రామంలో కంది పంటను పరిశీలించారు. ఈ పురుగు నివారణకు క్లోరిఫైరిపాస్ 2.5 ఒక లీటరు నీటిలో పిచికారి చేయాలని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న లామిడ సైహల్ త్రిన్ ఒక మిల్లీ లీటరు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏడీఏ మస్తానమ్మ, ఏవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ సిబ్బంది శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.

నాగి రెడ్డిపాలెంలో రైతన్నా మీ కోసం

బెల్లంకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 29వ తేదీ కల్లా రైతన్న మీ కోసం సర్వేను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అరుణ కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇనుపరాజుపల్లిలో...

కారంపూడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇనుపరాజుపల్లిలో మంగళవారం రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతన్నా మీ కోసం కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గరికపాడులో...

క్రోసూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గరికపాడులో మంగళవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల గ్రామ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి రైతులను కలసి సర్వే నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వీ వేణుగోపాల్ అధికారుల బృందానికి నాయకత్వం వహించారు.

లోకల్ ఆటో జనరల్ బాడీ సమావేశం



లోకల్ ఆటో నూతన కమిటీ సభ్యులు

మాచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మిర్చియార్డులో మంగళవారం మాచర్ల లోకల్ ఆటో జనరల్ బాడీ సమావేశాన్ని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి అబ్రహం లింకన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ నబీర్‌బాషా, ఉపాధ్యక్షుడిగా ఆదిరాల డేవిడ్, ప్రధాన కార్యదర్శిగా రెంటాల పుల్లారావు, సహాయ కార్యదర్శిగా దండగిరి రాంబాబు, కోశాధికారిగా వాడపల్లి నాగభూషణం, కార్యవర్గసభ్యులుగా ఉప్పుతోళ్ల గౌరీ శంకర్, ఆలేటి సజ్జనియేలు, గౌరవాధ్యక్షుడిగా పోలేపల్లి అబ్రహం లింకన్ ఎన్నికయ్యారు.

ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేస్తాం

పెదకూరపాడు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేస్తామని ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ప్రసూన అన్నారు. పెదకూరపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి సమస్యల పై ఆరా తీశారు. ఖాళీగా ఉన్న సర్జన్, అనస్థీషియా డాక్టర్లను ఇప్పటికే కేటాయించామన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కల్యాణ్

మాచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కల్యాణ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, మహిళలు తమ రక్షణ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై.రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, న్యాయవాది వరప్రసాద్, హాస్టల్ వార్డెన్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ, గ్రావెల్ రోడ్డుకు నిధులు మంజూరు

దాచేపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలం కేసానుపల్లి బీసీ కాలనీలో మురుగు కాలువలు, గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ గ్రాంటు నుంచి రూ. 8 లక్షలు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సోమయ్య మంగళవారం తెలిపారు. టీడీపీ నేత నెల్లూరి రామ కోటయ్య మాట్లాడుతూ, కాలనీ వాసుల ఇబ్బందులను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్ళగా నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. గ్రామ సర్పంచ్ చిట్టిపోగు ఏసుదానం తదితరులు పాల్గొన్నారు.

రైతుని రాజును చేయటమే ప్రభుత్వ లక్ష్యం

రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని

మాచవరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రైతు ను రాజును చేయటమే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగణేషునిపాడు గ్రామంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంతో తయారు చేసిన పలు రకాల కూరగాయలను, ఆకు కూరలను, విత్తనాలను ఆయన పరిశీలించి ఎలా పండించారనే విషయాలను స్థానిక సర్పంచ్ పొందూరి నరసింహారావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయటమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖరరెడ్డి, పిడుగురాళ్ళ మార్కెట్ యార్డు చైర్మన్ తురకా వీరాస్వామి, మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, దున్నా చెన్నయ్య చౌదరి, ఇన్‌చార్జ్ సర్పంచ్ పల్లా నరేంద్ర, యామని రామారావు, పొందూరి నరసింహారావు, మాజీ సర్పంచ్ చల్లగుండ్ల బిక్షయ్య, యడ్లపల్లి రామారావు, ఏడీఏ శ్రీ కృష్ణ దేవరాయలు, ఏవో రామమ్మ, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, పలు గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● మండలంలోని మల్లవోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలుగు బాప్టిస్ట్ చర్చిని మంగళవారం ఎమ్మెల్యే యరపతినేని ప్రారంభించారు.



రైతన్నా మీ కోసం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

అనంతరం ఆయన మాట్లాడుతూ, మల్లవోలు చర్చి నిర్మాణానికి గతంలో తన వంతు సాయంగా సు మారు రూ 10 లక్షలు ఇచ్చానన్నారు. కార్యక్రమంలో తాళ్ళూరి అమరనాథ్, సంఘ పెద్దలు జెక్కా వాసు, పలు గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచ సూత్రాలతో రైతుల ఇంట సిరుల పంట

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పంచ సూత్రాలతో రైతుల ఇంట సిరులు పంట పండుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆంజనేయస్వామి మాన్యంలో ఏవో కె.లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు కరపత్రాలను అందించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, సంక్షోభంలో ఉన్న సాగుకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే రైతులకు ఊతమన్నారు. రైతులు సాంకేతికతను అందిపుచ్చుకున్న నాడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జగదీశ్వరరెడ్డి, ఉద్యానవన శాఖాధికారి వై.మోహన్, టీడీపీ మండల అధ్యక్షుడు సీహెచ్ అబ్బిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎం.రాజారెడ్డి, జి.సుమంత్‌రెడ్డి, డీసీ చైర్మన్



రైతన్న మీ కోసం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

పోట్ల నరసింహారావు, సొసైటీ చైర్మన్లు తుమ్మా జోజిరెడ్డి, అల్లం నాగలక్ష్మి బ్రహ్మారెడ్డి, సిద్దయ్య, ఎం శ్రీను, రామకృష్ణ, రాజకుమార్, శౌర్రెడ్డి, రాయపరెడ్డి, మాధవరావు, హనిమిరెడ్డి, కోరె నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ నర్సిరెడ్డి, పాస్టర్ ఐజాక్, జ్ఞానయ్య, ఆర్యవైశ్య నేతలు నాళం పెదబాబు, యేచూరి సైదయ్య, ఆకుల నరసింహారావు, కొత్తా అంజి తదితరులు పాల్గొన్నారు.

● వాటర్ గ్రిడ్‌కు రూ.60 కోట్లు మంజూరు

మేజరు పంచాయతీ రెంటచింతలలో ప్రతి ఇంటికి కృష్ణా నది నీటిని అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు దృష్టి సారించారని, అందులో భాగంగానే వాటర్ గ్రిడ్ పథకం కింద రూ. 60 కోట్లు మంజూరయ్యాయని బ్రహ్మానందరెడ్డి తెలిపారు. త్వరలో డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. మాచర్ల మండలం జమ్మలమడకలో 6 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మిస్తామని, అక్కడి నుంచి రెంటచింతలకు నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎం రాజారెడ్డి, రామకృష్ణ, సిద్ధయ్య, పాస్టర్ ఐజాక్, నాళం పెదబాబు, రాయపరెడ్డి, శౌర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సక్రమ పనితోనే ప్రభుత్వానికి మంచి పేరు

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అంగన్ వాడీ కార్యకర్తలకు నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అధికారులు సక్రమంగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని జలాలపురంలో మంగళవారం ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవసరమైన నిధులను సమకూర్చి గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన నలుగురు అంగన్‌వాడీ టీచర్లకు, 11 మంది ఆయాలకు ఈ సందర్భంగా నియామకపు పత్రాలను అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ పాటిబండ్ల అర్లయ్య గృహానికి వెళ్ళి ఎస్సీ కాలనీ వాసులతో కలసి అల్పాహారం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, మండల టీడీపీ నేతలు సరిపూడి గోపీ, అర్తిపట్ల లక్ష్మీనారాయణ, మక్కెన సాగర్, సరిపూడి వసంతరావు, నెల్లూరి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలాలపురం మీదుగా వెళ్ళే ఓఆర్‌ఆర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చే రైతులకు తగిన నష్ట పరిహారం ప్రభుత్వం నుంచి వచ్చేలా చూడాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను కోరారు.

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి

బెల్లంకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని మిస్సెల్స్ ఎడ్యుకేషన్ యూత్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ కోమటిగుంట షేక్ సంధాని పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బెల్లంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళలపై జరిగే అత్యాచారాల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.కార్యక్రమంలో జడ్పీపాఠశాల హెచ్‌ఎం శాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుస్వాములకు సన్మానం

కారంపూడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): శబరిమల యాత్రకు 18వ సంవత్సరం మాల ధరించి వెళ్తున్న గురుస్వాములను మంగళవారం స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన ఆవరణలో ఆర్యవైశ్య సంఘ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల కోటేశ్వరరావు, రామకృష్ణ, కొత్తా అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీలు

గురజాలటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గురజాల మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథక పనుల సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఏపీవో మల్లికార్జున తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఉపాధిహామీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని మొత్తం 12 గ్రామ పంచాయతీల్లో మూడు బృందాలు ఏర్పడి 15 రోజులపాటు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహిస్తామని చెప్పారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విజయపురిసౌత్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక మత్స్యకారుల కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కూటమి నేతలు, ఇరిగేషన్‌శాఖ అధికారులు పరిశీలించారు. మరో 20 రోజుల్లో రహదారుల నిర్మాణం పూర్తవుతుందని కాంట్రాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ మురళీధర్, ఏఈ సుధాకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు షైలపల్లి అప్పలరాజు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, దేవుడు, గంటా ధనుంజయరావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియపై శిక్షణ సమావేశం



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో మురళీకృష్ణ

గురజాలటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓటరు నమోదు ప్రక్రియపై గురజాల అర్బన్, రూరల్‌కు చెందిన బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో మురళీకృష్ణ శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి ఓటర్ల నమోదు, తొలగింపు, బదిలీలపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దుర్గేశ్వరరావు, కమిషనర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

సామాన్య కార్యకర్తకు టీడీపీ పట్టం

సత్తెనపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్త అయిన సరికొండ వెంకటేశ్వరరాజుకు భట్రాజు కార్పోరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టి ప్రాధాన్యమిచ్చిందని టీడీపీ నేతలు అన్నారు. మంగళవారం టీడీపీ ప్రజా వేదికలో వెంకటేశ్వరరాజుతో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు ప్రాధాన్యమిస్తుందన్నారు. తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేశ్‌కు వెంకటేశ్వరరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలసి చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ చిత్రపటాలకు వెంకటేశ్వరరాజు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎలినేడి రామ స్వామి, చౌట శ్రీనివా సరావు, అంచుల నరసింహారావు, మస్తాన్‌వలి, ఆళ్ళ అమరేశ్వరరావు, కంభాల వెంకటేశ్వరరావు, ఆల్హ సాంబయ్య, మొక్కపాటి రవిచంద్ర, వక్కంటి అజయ్, నూర్ బాషా జాన్ బాబు, రాంబో బుడే పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో టీడీపీ పరిశీలకుల పర్యటన

క్రోసూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్లేరు, ఆవుల వారిపాలెం గ్రామాల్లో టీడీపీ పరిశీలకులు కె.కోటిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఏపూరి నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మొగల్ జాన్ పర్యటించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు మొగల్ సమీర్, అల్లరి సుధాకర్, వై విష్ణు మూర్తి, ఇందిరమ్మ శ్రీను, జాకీర్ హుస్సేన్, గుడిపూడి బడే పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను ఆహ్వానిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన



క్రిస్మస్ మాసానికి కొవ్వొత్తులు వెలిగించి స్వాగతం పలుకుతున్న క్రైస్తవులు

క్రోసూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రోసూరులోని లూథరన్ దేవాలయం ఆధ్వర్యంలో క్రిస్మస్‌ను ఆహ్వానిస్తూ మంగళవారం తెల్లవారుజామున క్రైస్తవులు కొవ్వొత్తులు వెలిగించి ప్రదర్శన నిర్వహించారు. నెల రోజుల పాటు లూథరన్ దేవాలయాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్టు చర్చి పాస్టర్ సుందరరావు, మెల్క్ షేడక్ తెలియ జేశారు. కార్యక్రమంలో హెక్సిబా, విజయ్ మనోహర్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

గుడిపాడులో అనుమానిత మచ్చల గుర్తింపు సర్వే

క్రోసూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపాడులో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే అనుమానిత మచ్చల గుర్తింపు సర్వే మంగళవారం నిర్వహించారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ నెల 30వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి సర్వే కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో ఆషా వర్కర్లు, ఏఎన్‌ఎంలతో పాటు సీహెచ్‌వో దివ్య, ఆరోగ్య కార్యకర్తలు నిర్మల, శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూలోకి పలువురు ఉపాధ్యాయులు

నకరికల్లు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన యూనియన్‌గా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాని (ఎస్‌టీయూ)కి పేరుందని ఆ శాఖ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. మంగళవారం చేజర్లలో ఉపాధ్యాయులు ఎస్‌టీయూ ఏపీలో చేరారు. చేజర్లతో పాటు కుంకలగుంట, నకరికల్లు, దేచవరం గ్రామాల పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు యూనియన్ నేతలు సభ్యత్వ నమోదును చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్‌వీ నాగేశ్వరరావు, జిల్లా ఆర్థికశాఖ కార్యదర్శి ఏమండి, వై సుబ్బారావు, వెంకటరెడ్డి ఉన్నారు.

రూ. 10 లక్షల చెక్కు అందజేత

మాచవరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన మర్రి మరియమ్మకు మంగళవారం రూ. 10 లక్షల చెక్కును నరసరావుపేట పోస్టల్ డిపార్ట్‌మెంట్ అధికారులు అందజేశారు. మరియ భర్త మర్రి సీతయ్య (46) పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆటో ప్రమాదంలో మరణించారు. సీతయ్య ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంక్‌లో వ్యక్తిగత ప్రమాద బీమా ఉన్న నేపథ్యంలో సీతయ్య భార్య మరియమ్మకు ఇన్సూరెన్స్ పథకం కింద రూ.10 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నరసరావుపేట సూపరింటెండెంట్ యలమందయ్య, మాచర్ల డివిజన్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, ఐపీబీపీ మేనేజర్ మురళీ, మాచవరం పోస్టుమాస్టర్ రమణా నాయక్, కొత్తపాలెం పోస్టుమాస్టర్ నారయ్య, యామని రామారావు, మునగాల సాంబయ్య, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, మాలపాటి మల్లయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్రః 99854 11225 | 99854 01330 | 99854 01690 | 99854 77867

అచ్చంపేటలో.. రైతన్నా మీ కోసం



రైతులకు కరపత్రాలు అందజేస్తున్న కుర్రా అప్పారావు, టీడీపీ నాయకులు, అధికారులు

అచ్చంపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకొని రైతులు అభివృద్ధి చెందాలని టీడీపీ సీనియర్ నాయకుడు కుర్రా అప్పారావు అన్నారు. మంగళవారం అచ్చంపేటలోని సినిమాహాల్ సెంటర్ ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వ్యవసాయంపై అనేక రకాలైన సబ్సిడీలు అందిస్తుందని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. తాళ్ళచెరువులో కూడా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, ఎనిగండ్ల కోటయ్య, అనూపకళ, సామేలు, ఆంజనేయులు, ఎస్‌కే కాసులతో పాటు ఏడీఏ మస్తానమ్మ, ఏవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు కొమెరపూడి విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం విజయ

సత్తెనపల్లి రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొమెర పూడి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల హెచ్‌ఎం బి.విజయ మంగళవారం తెలిపారు. బాలుర విభా గంలో మేకల కార్తిక్, బాలికల విభాగంలో షేక్ మస్తానీ జట్టుకు ఎంపికైనట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు వీరికి తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు సుబ్బారావును హెచ్‌ఎంతో పాటు పీఎంసీ చైర్మన్ జానీ బాషా, సంగం డెయిరీ పాల కేంద్రం ప్రెసిడెంట్ యర్ర వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేస్తున్న ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాస్

క్రోసూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హసానాబాద్ హైస్కూల్‌లో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐ ఇక్కుర్తి శ్రీనివాస్ ప్రోత్సాహక నగదు బహుమతులను మంగళవారం అందజేశారు. ఇక్కుర్తి హనుమంతరావు మెమోరియల్ స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున 10వ తరగతిలో 584 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన షేక్ ఆస్మాకు జ్ఞాపికతో పాటు రూ 5వేలు, వెంకట సుధకు రూ 3వేలు, మెమొంటో, వి.అఖిలకు రూ 2వేలు, మెమొంటో అందజేశారు. నగదు బహుమతులు అందజేసిన ఇక్కుర్తి శ్రీనివాస్‌ను పాఠశాల హెచ్‌ఎం డి.తోమాసయ్యతో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇక్కుర్తి లక్ష్మీనారాయణ, విజయ కుమార్, సుభానీ, సునీత, సుజాత, మల్లిఖార్జునరావు, నరసింహాస్వామి, ముస్తాఫా, ఎస్‌ఎంసీ అధ్యక్షులు కనకారావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి ఏరియా వైద్యశాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న వైద్య విధాన పరిషత్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ ప్రసూన

సత్తెనపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి ఏరియా వైద్యశాలను పల్నాడు జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపీ విభాగాన్ని, రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లలో స్టాఫ్ అటెండెన్స్ సక్రమంగా లేకపోవటంపై వైద్యశాల ఆర్‌ఎంఈవో కృష్ణమూర్తితో మాట్లాడారు. విధి నిర్వాహణలో సిబ్బంది గైర్హాజరైతే సహించేది లేదని హెచ్చరించారు. చదరన్ క్యాంపు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఆర్థో విభాగం, చదరన్ క్యాంపు ఒకే చోట నిర్వహించ వద్దని ఆర్‌ఎంవో, డాక్టర్లకు సూచించారు. అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు మారెళ్ళ స్వామి రోగుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకొవచ్చారు. ఆమె వెంట డాక్టర్ సుజాత, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధా, హెడ్ నర్సు వెంకటేశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు

నకరికల్లు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం భక్తులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు చేశారు. బుధవారం సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని పూజా నిర్వాహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే చేజర్లలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలకు కొండపై వేంచేసి ఉన్న కుమార స్వామి దేవాలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. కావడి సేవను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేశారు.

ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు స్వాధీనం



మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు

సత్తెనపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలో మునిసిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ సారథి, సచివాలయ ఉద్యోగులు మంగళవారం పలు వ్యాపార సంస్థలపై తనిఖీలు చేశారు. నిషేధించిన రెండు వందల కేజీల ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులును స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగించినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్ హెచ్చరించారు.

నాగులగుడిలో సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం

పిడుగురాళ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగులగుడిలోని సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి 108 లీటర్ల పాలు, 108 రకాల మూలికా ద్రవ్యాలతో అభిషేకం, లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీగణపతి హోమం, రుద్రహోమం, సుబ్రహ్మణ్య మూలమంత్ర హోమం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు గుడె నాగసతీష్, అర్చకులు గుంటుపల్లి వెంకటేశ్వరశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రోఫోనిక్స్ సాగుతో అధిక పోషకాలు

● వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.డి.స్మిత్

బాపట్ల, నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి): మట్టి లేకుండా హైడ్రోఫోనిక్స్ సాగు ద్వారా అధిక పోషకాలు పొందవచ్చని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్‌డీన్ డాక్టర్ డి.డి.స్మిత్ తెలిపారు. కళాశాలలో మంగళవారం హైడ్రోఫోనిక్స్ సాంకేతిక సాగు, పరికరాల వినియోగంపై శిక్షణా కార్యక్రమం జరిగింది. మట్టి లేకుండా కేవలం నీటితో పంటలు పండించే విధానాలైన హైడ్రోఫోనిక్స్, ఏరోఫోనిక్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.డి.స్మిత్ మా ట్లాడుతూ నీరు, ఎరువులు, పురుగుమందులు తక్కువగా వాడి పోషకాలు అధికంగా ఉండే ఆహారం పొందవచ్చన్నారు. ఇంటి ఆవరణలో చిన్న హైడ్రోఫోనిక్స్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసి మొక్కలు పెంచవచ్చని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో మాత్రమే ఉన్న ఈ ఆధునిక టెక్నాలజి గురించి రైతులు తెలుసుకుని లబ్ధి పొందాలన్నారు. నీరు-నేల విభాగాధిపతి డాక్టర్ జి.రవిబాబు మాట్లాడుతూ హైడ్రోఫోనిక్స్‌లో ఆకుకూరలు, ఔషధమొక్కలు, కూరగాయలకు ఉపయోగించవచ్చన్నారు. ఈ పద్ధతి ద్వారా ఇంటి బాల్కని, పెరటితోట, మిద్దెపైన, పాలీహౌస్‌లో కూడా పంటలు పండించవచ్చని తెలిపారు. హైడ్రోఫోనిక్స్ పరికరాలు, పంటలు పండించే విధానం, అనువైన పంటలు, మెలకువల గురించి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కృపావతి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి.ఎస్.రామిరెడ్డి, డాక్టర్.బి.శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ ఎస్.విష్ణువర్ధన్, ఎం.కారుణ్య, ఏవో పద్మ తులసి పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్

నేటి నుంచి 20 బోగీలతో వందేభారత్ రాకపోకలు

గుంటూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వారంలో మంగళవారం మినహా అన్ని రోజుల్లో గుంటూరు మీదుగా రాకపోకలు సాగించే సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ బుధవారం నుంచి 20 బోగీలతో ప్రయాణించనుంది. ఇప్పటి వరకు ఈ రైలు 14 చైర్‌కార్, రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతో ప్రయాణిస్తోంది. అయితే ప్రయాణికుల నుంచి లభిస్తోన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని రైల్వే శాఖ 20 బోగీలకు అప్‌గ్రేడ్ చేసింది. దీంతో ఇకపై 18 ఏసీ చైర్‌కార్, రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతో రాకపోకలు సాగించనుంది. దీని వల్ల 312 ఏసీ చైర్‌కార్ సీట్లు అదనంగా ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయి.

కామేశ్వరరావుకు భారతజ్యోతి పురస్కారం

రేపు ప్రదానం చేయనున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తెనాలి అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బడుగు, బలహీన వర్గాలు సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం సేవలు అందించిన డాక్టర్ పెమ్మరాజు దుర్గాకామేశ్వరరావుకు తెనాలి ప్రచురణలు సంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సంయుక్తంగా గురువారం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా భారతజ్యోతి పురస్కారం అందించనున్నారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించనున్న సభలో శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, హైకోర్టు న్యాయవాది ఇంద్రనీల్‌బాబు పాల్గొంటారు. విజయవాడలో 1940లో జన్మించిన కామేశ్వరరావు భౌతిక విజ్ఞాన శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్, ప్రఖ్యాతిగాంచిన సహా ఇనిస్టిట్యూట్‌లో న్యూక్లియర్ ఫిజిక్స్ అభ్యసించారు. అమెరికాలోని బోస్టన్ యూనివర్శిటీలో బోధకునిగా పని చేసి, న్యూజెర్సీ రట్గర్స్ యూనివర్శిటీలో పీహెచ్‌డీ చేశారు. అక్కడ నల్లజాతీయుల హక్కుల కోసం ఉద్యమబాట పట్టిన ఆయనకు స్వదేశంలో బలహీన వర్గాల ప్రజలు పడుతున్న బాధలు గుర్తొచ్చాయి. జన్మభూమికి తిరిగి వచ్చిన ఆయన అప్పటి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ మోహన్‌కందా సలహాతో, విజయనగరం జిల్లాలోని గరివిడి, చీపురుపల్లి మండలాలను ఎంచుకున్నారు. ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా వారి కోసం నిరంతరం సేవ చేశారు. బడుగులు చదువు లేక మోసపోతున్నారని గ్రహించి వయోజన విద్యను చేపట్టి అక్షరాస్యులను చేశారు. ఆయన బడిలో ఎలాంటి పుస్తకాలు, హోమ్ వర్క్‌లు లేకుండా ఆటపాటలతో పాటలు నేర్పారు. ఆయన స్థాపించిన బాలబడి ఒడిస్సా రాష్ట్రంలో కూడా విస్తరించింది. పొదుపు సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఆయన ఆలోచన నుంచి అమలులోకి వచ్చినవే. రజకులు, క్షురకుల నివాసం కోసం కృషి చేసి వారి ఇళ్లకు విజయకాలనీ పేరు పెట్టి సంఘ సేవకుడు వావిలాల గోపాలకృష్ణయ్య చేత ప్రారంభించారు. ఆయన సేవలు తెలిసిన అప్పటి ఐఏఎస్ ఐఆర్ శంకరన్ కూడా సహకారం అందించి ఎక్కడా ఎలాంటి ప్రతిబంధకాలు ఎదురు కాకుండా చూశారు. పురస్కార సభకు డబుల్ హార్స్ సంస్థ ఎండి మునగాల మోహన్‌శ్యాంప్రసాద్, కుమార్ పంప్స్ ఎండి కొత్త సుబ్రహ్మణ్యంలు చేయూత అందించారని క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. కామేశ్వరరావు సేవల డాక్యుమెంటరీ వీడియో, పరిచయ సంచికను సభలో ఆవిష్కరించనున్నట్లు చెప్పారు.

క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు

● అంతర్జాతీయ క్రీడాకారుడు భరత్ మహిపతి



వినుకొండటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో ఆసక్తి కనబరిచిన విద్యార్థులకు ఎన్‌డీఏ ప్రభుత్వంలో బంగారు భవిష్యత్తు ఉంటుందని అంతర్జాతీయ క్రీడాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు భరత్ మహిపతి అన్నారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని లయోలా పాఠశాల నందు 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ స్టేట్ మీట్ అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారులతో వచ్చిన ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా ముచ్చటించారు. నెల్లూరు జిల్లాలోని గోనపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న ఆయన త్వరలో సౌత్ కొరియాలో జరగనున్న హేమర్‌త్రో పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో 15, జాతీయ స్థాయిలో 40 పతకాలు సాధించానని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 3 శాతం క్రీడల్లో రిజర్వేషన్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. గతంలో క్రీడలకు ప్రాధాన్యం లేక పోవడంతో సుమారు 1,500మంది విద్యార్థులు పీఈటీ కోర్సులు పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. లోకేశ్ చొరవతో ఇటీవల జరిగిన డీఎస్సీ, పోలీస్ ఖాళీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందారన్నారు. ఇటీవల ప్రతి పాఠశాలకు సుమారు 67 క్రీడా సామగ్రి కిట్లను పంపిణీ చేయడంతో విద్యా ర్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు.. అవకాశం కలుగుతుందన్నారు. ఒలింపిక్స్‌లో పతకం సాధిస్తే రూ.5కోట్లు నగదు, ప్రభుత్వ భూమితో పాటు నివాస స్థలాన్ని ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడం శుభపరిణామని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు స్పాన్సర్ ఎంతో అవసరం ఉందని, దీంతో క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధిస్తారన్నారు.

స్తంభాలు ఉన్నా రోడ్డేశారు




స్తంభం ఉన్నచోట ఖాళీ వదిలేసి ఇలా రోడ్డు వేస్తున్నారు..

రోడ్డు వేస్తున్నప్పుడు మధ్యలో స్తంభాలు ఉంటే వాటిని తొలగించాలి. కానీ ఇది అందరూ చేస్తారు. కానీ గుంటూరు నగర పాలక సంస్థ అధికారులు అందుకు విరుద్ధంగా చేశారు. రోడ్డు వేయమన్నారు.. వేశాం.. అన్నట్లుగా పనులు పూర్తి చేశారు. సిమెంట్ రోడ్డు వేస్తున్నారని తెలిసినా స్తంభాలు తొలగించకపోవడం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కాగా.. స్తంభాలు ఉన్నా కూడా సిమెంట్ రోడ్డు వేస్తూ పోవడం కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యానికి మరో నిదర్శనం. స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి రెడ్డిపాలెం వరకు వేస్తున్న సిమెంట్ రోడ్డులో ఇటువంటి ఈ పరిస్థితి నెలకొంది. రోడ్డు మధ్యలో స్తంభాలు ఉన్నా వాటిని తొలగించకుండానే నగర పాలక సంస్థ అధికారులు సిమెంట్ రోడ్డు వేయడం ప్రజల్ని విస్మయానికి గురిచేస్తుంది.

-గుంటూరు
-ఆంధ్రజ్యోతి



ప్రకృతి సాగులో దిట్ట

● రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న నాగేశ్వరరావు


పంట గురించి కలెక్టర్ కృతికా శుక్లాకు తెలియజేస్తున్న రైతు నాగేశ్వరరావు

నాగిరెడ్డిపాలెం (బెల్లంకొండ), నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రసాయనాలు లేని ఉత్పత్తులు అందిస్తూ, ప్రకృతి సాగువైపు రైతులను చైతన్య పరుస్తున్నారు రైతు కొత్తపల్లి నాగేశ్వరరావు. బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెంలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో ఆయన విజయం సాధించారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రయోగాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఒకే పొలంలో కూరగాయలు, ఆకుకూరలు, మిల్లెట్స్, పూల సాగు సాగు చేస్తూ ఏడాది పొడవునా ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ఆవు ఆధారిత జీవామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రంను స్వయంగా తయారు చేసుకుంటూ వాటిని పంటలకు వినియోగిస్తూ మంచి దిగుబడులను సాధిస్తున్నారు. అయన పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకి ఉండటం గమనార్హం. ఢిల్లీ, పుణె, హైదరాబాద్ ప్రాంతాలను నుంచి పరిశోధకులు, రైతులు బృందాలు వచ్చి నాగేశ్వరరావు చేపట్టిన ప్రకృతి సాగు క్షేత్రాన్ని సందర్శిస్తూ సాగులో మెళకువలను తెలుసుకుంటున్నారు. అయన సూచనలతో ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం అయన సాధించిన విజయంగా అధికారులు పేర్కొంటున్నారు. ప్రకృతి వ్యవసాయంలో నాగేశ్వరరావు రైతులకు ప్రేరణ ఇవ్వడంతో పాటు వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ కృతికా శుక్లా అభినందించారు.

● ప్రకృతి ఉత్పత్తులకు మార్కెట్‌లో గిరాకీ

ప్రకృతి విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రత్యేకంగా మార్కెట్‌లో విక్రయిస్తుండటమే ఇందుకు నిదర్శనం. ఈ ఉత్పత్తులకు మంచి ధర కూడా మార్కెట్‌లో లభిస్తుండటం ఈ సాగును ప్రోత్సహించేదిగా ఉంది. 2016లో నేను ప్రారంభించిన ప్రకృతి వ్యవసాయం నా జీవితాన్నే మార్చేసింది. మా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం నాకు పెద్ద బలం. ఇకపై మరిన్ని విజయాలు సాధించాలని లక్ష్యంగా పని చేస్తున్నాను.

- రైతు నాగేశ్వరరావు



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అనంతపురం, గుంటూరు జట్లకు కప్‌లు అందజేస్తున్న జంగా కృష్ణమూర్తి

ఎన్డీయే ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యం : జంగా

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బాలికల విభాగంలో అనంతపురం, బాలుర విభాగంలో గుంటూరు జిల్లా ఫస్ట్

వినుకొండటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వినుకొండ లయోలా పాఠశాలలో జరుగుతున్న 69వ అండర్ -17 బాలబాలికల అంతర జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 18 విభాగాల్లో పోటీలు నిర్వహించగా ఓవలాల్ ఛాంపియన్ షిప్ బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టు, బాలుర విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు విజయం సాధించాయి. ఇదిలా ఉండగా అథ్లెటిక్స్‌లో మొత్తం 7 విభాగాల్లో పోటీలు నిర్వహించగా గుంటూరు జిల్లా విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

ముగింపు కార్యక్రమానికి టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డీఏ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి నారా లోకేశ్ చొరవతో క్రీడాకారులకు విద్య, ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ కల్పించారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయం వైపు పయనించాలన్నారు. కార్యక్రమంలో పోటీల పరిశీలకుడు ప్రసాదరెడ్డి, లగడపాటి వెంకట్రావు, డీసీ గంగినేని రాఘవ, జనసేన పార్టీ నాయకుడు నిశ్శంకర శ్రీనివా సరావు, ఫాదర్ అవినాష్, సిస్టర్ సిస్లీ, రాణితో పాటు పీఈటీ నాయ కులు శివశంకర్, చిరంజీవి, రాజేష్, కొండలు, అనంతపురం ఛాంపి యన్ షిప్ మేనేజర్ ఓబులేసు, కోచ్ నారాయణ పాల్గొన్నారు.

ఏపీ సీఆర్‌డీఏపై.. ఆసక్తి

● రెవెన్యూ ఉద్యోగుల డిప్యూటేషన్‌కు తెరిచిన తలుపులు
● ఇక్కడి కంటే 30 శాతం అదనపు జీతభత్యాలు
● విజ్ఞాపన లేఖలు పెట్టుకుంటోన్న సిబ్బంది

గుంటూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆకర్షణీయమైన జీతభత్యాలు... వారంలో ఐదు రోజుల పనిదినాలు... ఎనిమిది గంటల పని వేళలతో రెవెన్యూ సర్వీసెస్ ఉద్యోగులకు ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీసీఆర్‌డీఏ) ఆహ్వానం పలుకుతోన్నది. ప్రస్తుతం జిల్లాలోని రెవెన్యూ కార్యాలయాల్లో పని చేస్తూ పొందుతోన్న జీతం కంటే 30 శాతం అదనంగా శాలరీ వస్తుంది. దీంతో చాలామంది ఉద్యోగులు సీఆర్‌డీఏకి ఫారెన్ సర్వీసు కింద డిప్యూటేషన్‌పై వెళ్లేందుకు ప్లాన్ చేసుకొంటున్నారు. ఇప్పటికే కొంతమంది విజ్ఞాపన లేఖలు పెట్టుకొని ఇక్కడి నుంచి రిలీవింగ్ అయి రాజధానిలో నూతనంగా నిర్మించిన సీఆర్‌డీఏ కార్యాలయానికి వెళ్లి జాయినింగ్ అయ్యారు. త్వరలో మరి కొంతమంది కూడా డిప్యూటేషన్‌పై వెళ్లేందుకు సంసిద్ధమౌతోన్నారు.

ఏపీసీఆర్‌డీఏలో భూ విభాగం ఉన్నది. అలానే తుళ్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ యూనిట్లు ఉన్నాయి. మరో వైపు సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో అడ్మిన్ సెక్షన్ ఏర్పాటైంది. వీటన్నింటిలో డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులకు దాదాపుగా 30 వరకు పోస్టుల ఖాళీలున్నాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో ల్యాండ్ పూలింగ్ యూనిట్లు దాదాపుగా ఖాళీ అయ్యాయి. అప్పటివరకు ఆయా కార్యాలయాల్లో విధులు నిర్వహించిన అధికారులంతా వేరే జిల్లాలకు వెళ్లిపోయారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సీఆర్‌డీఏలో కార్యకలాపాలు జోరందుకొన్న తర్వాత మళ్లీ ఫారెన్ సర్వీసు కింద డిప్యూటేషన్‌పై వచ్చేందుకు రెవెన్యూలోని వివిధ హోదాలు కలిగిన అధికారులు ఆసక్తి చూపుతున్నారు.

ఇటీవల గ్రామ/వార్డు సచివాలయాల్లో రీ వ్యాపింగ్ జరిగినప్పుడు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కార్యదర్శులను సీఆర్‌డీఏ డిప్యూటేషన్‌పై తీసుకొన్నది. అలానే సర్వే విభాగం నుంచి కూడా కొందరిని నియమించుకొని పోస్టింగ్‌లు ఇచ్చింది. ఇప్పుడు రెవెన్యూ నుంచి ప్రధానంగా డీటీ, తహసీల్దార్, డిప్యూటీ కలెక్టర్ హోదా కలిగిన అధికారులను ఆహ్వానిస్తోన్నది. లేఅవుట్ల అభివృద్ధి పనులు, రోడ్లు, నిర్మాణ రంగం ఊపందుకోవడం, మిగిలిపోయిన భూముల సేకరణ తదితర పనుల కోసం రెవెన్యూ అధికారుల అవసరం ఏర్పడింది. దీంతో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి సిబ్బందిని డిప్యూటేషన్ చేయాలని విజ్ఞాపనలు సీసీఎల్‌ఏకి వెళ్లాయి. ఈ నేపథ్యంలో సీఆర్‌డీఏకి వెళ్లదలచిన అధికారులు కలెక్టర్లకు లేఖలు పెట్టుకొంటున్నారు. అక్కడి నుంచి ఫైలు సీసీఎల్‌ఏకి వెళ్లి ఆమోదం పొందిన తర్వాత ఇక్కడ రిలీవింగ్ అయి సీఆర్‌డీఏలో చేరాల్సి ఉన్నది. సీఆర్‌డీఏ ఆఫీసులో కార్పొరేట్ కార్యాలయాల తరహాలో క్యాబిన్‌లు, వాతావర ణం ఉంటుంది. దీంతో రెవెన్యూ ఉద్యోగులు అక్కడికి వెళ్లి పని చేసేందుకు ఆసక్తి కనబరుస్తోన్నారు.

పీఏసీఎస్‌ల అక్రమాల బాధ్యులపై చర్యలకు ప్రతిపాదనలు

గుంటూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో అక్రమాలు ప్రాథమిక విచారణలో తేలినట్లు జిల్లా సహకార అధికారి వీరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో మంగళవారం ప్రచురితమైన రైతుల సొమ్ము స్వాహా' పేరుతో వచ్చిన కథనంపై ఆయన వివరణ ఇచ్చారు. మంగళగిరి, కురగల్లు పీఏసీఎస్‌లో జరిగిన అక్రమాలపై విచారణ చేయటంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964లోని సెక్షన్ 51 కింద విచారణ ఉత్తర్వులు అనుమతి కోసం కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్ , కమిషనర్‌లకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలానే కురగల్లు పీఏసీఎస్‌లో 75 మంది డిపాజిట్‌లకు సంబంధించి రూ 8.50 కోట్లు , మంగళగిరి పీఏసీఎస్‌లో ఆరుగురి డిపాజిట్‌లకు రూ. కోటి 25 లక్షలు అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలినట్లు ప్రకటనలో వివరించారు. అయితే ఈ డిపాజిట్ల వివరాలు సంఘ ఆర్థిక లావాదేవీల పరిధిలోకి రానట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు పేర్కొన్నారు.

పొగముంచు.. గమనించు

● జాతీయ రహదారులపై అధికంగా ప్రమాదాలు
● పరిమిత వేగం.. అధికారుల సూత్రం



గుంటూరు(తూర్పు), నవంబరు 25(ఆంధ్రజ్యోతి): శీతాకాలం ప్రారంభమైంది. జనవరి ఉష్ణోగ్రతల గణాంకాలు.. ఈ ఏడాది నవంబరులోనే నమోదవుతున్నాయి. రహదారులను పూర్తిగా పొంగమంచు కప్పేస్తోంది. ఉదయం 8 గంటలైనా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ సమయంలోనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉంటుంది. డ్రైవర్లు అప్రమత్తంగా లేకపోతే విలువైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. రాష్ట్ర రోడ్డు భద్రతా విభాగం సైతం నవంబర్ - ఫిబ్రవరి మధ్య పొగమంచు కారణంగా ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు ఇటీవల వెల్లడించింది. చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు సూచనలిస్తున్నారు. ముఖ్యంగా ప్రయాణం కలిసోస్తుందన్న.. కారణంగా వేకువ జామున 2 నుంచి ఉదయం 7 గంటల మధ్యలో.. వేగంగా వాహనాలను నడుపుతుంటారు. ఈ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని.. కుదిరితే వాహనదారులు ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని కోరుతున్నారు.

జాతీయ రహదారిలో గతేడాది నవంబరు - ఫిబ్రవరి మధ్య ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేకువ జామున జరిగిన వివిధ రోడ్డు ప్రమాదాల్లో 18 మంది చనిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా మారుతోంది. రహదారి ఐదారు మీటర్ల దూరం వరకు కనిపించని పరిస్థితి. దుమ్మూధూళి రేణువులపై గాలిలోని తేమ సాంద్రీకరణ చెంది.. పేరుకుపోయి అత్యధికంగా కనిపిస్తుంది. క్రషర్లు, పరిశ్రమలు, రైస్ మిల్లులు ఉన్న ప్రాంతాలతో పాటు ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల పరిసర ప్రాంతాలు మసకబారుతాయి. ఈ క్రమంలో

జాతీయ రహదారిలో జిల్లా వెంబడి దాదాపు 25పైగా బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, సీసీ కెమెరాలు, శక్తివంతమైన లైటింగ్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

వేగ నియంత్రణ పాటిస్తూ.. వాహనదారులు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాలు జరగకుండా నియంత్రించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పొగమంచులో.. డ్రైవింగ్ చేసేప్పుడు వాహనాల హెడ్‌లైట్లు, ఇండికేటర్లు, బ్రేక్ లైట్లు వేసుకోవాలి. స్పీడు కాదు ప్రాణాలే ముఖ్యమని ప్రతి వాహనదారుడు గుర్తించాలని సూచిస్తున్నారు.

వేగం, నిద్రమత్తు వీడాలి

రాత్రిళ్లు వాహనాలను మితిమీరిన వేగంతో నడపడం, ఉదయం డ్రైవర్ల నిద్రమత్తు ప్రమాదాలకు కారణాలు. డ్రైవింగ్‌లో నిద్ర వస్తే వాహనాన్ని ఆపి, కాస్త కునుకు తీస్తే సరిపోతుంది. టీ, గోరువెచ్చిన నీరు తాగి ముఖాన్ని శుభ్రంగా నీటితో కడుక్కోవాలి. కాసేపు ఇతరులతో మాట్లాడి నిద్ర మత్తును దూరం చేసుకోవాలి. టోల్ ప్లాజల సమీపంలో ఉన్న విశ్రాంత గదులను డ్రైవర్లు వినియోగించుకోవాలి. జాతీయ రహదారి వెంబడి రోడ్డు సేఫ్టీ సిబ్బంది చేపట్టిన డ్రైవర్లకు ముఖం కడిగే కార్యక్రమంలో భాగం కావాలి.

గస్తీ పెంచుతున్నాం

శీతాకాలంలో రాత్రిళ్లు రహదారుల వెంబడి గస్తీ పెంచుతున్నాం. రోడ్ సేఫ్టీ సిబ్బందితో డ్రైవర్ల ముఖం శుభ్రం చేయిస్తున్నాం. తక్కెళ్లపాడు, మానససరోవరం వద్ద ఉన్న స్పీడ్ గన్‌లను అందుబాటులోకి తీసు కొస్తున్నాం. డీజీపీ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారిస్తాం.

- కె.సీతారామిరెడ్డి, డీటీసీ, గుంటూరు

ఇవి పాటిద్దాం..

- మంచు తగ్గిన తరువాతే ప్రయాణించాలి.
- మరో డ్రైవరును ఉంచుకోవాలి.
- డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనం ఇవ్వొద్దు
- ఇంజిన్, టైర్లు కండిషన్‌లో ఉంచుకోవాలి
- ముందు అద్దాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి.
- సర్వీస్ రోడ్లలో వేగాన్ని పూర్తిగా నియంత్రించాలి.
- రాత్రిళ్లు రహదారిపై సరుకు దిగుమతి, ఎగుమతి చేయకూడదు.
- అధికారులు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, ఇతర చిహ్నాలను గమనించాలి.
- జీబ్రా లైన్లను పరిశీలించాలి.
- మలుపుల్లో విధిగా హారన్ మోగించాలి.
- ఫాగ్ ల్యాంప్‌లను ఆన్ చేసుకోవాలి.

రొంపిచర్ల ఎస్‌ఐగా హరిబాబు బాధ్యతల స్వీకారం


ఎస్‌ఐగా హరిబాబు

రొంపిచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రొంపిచర్ల మండల పోలీసు స్టేషన్ ఎస్‌ఐగా హరిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నరసరావుపేట రెండో పట్టణ ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. బదిలీల్లో భాగంగా అయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పర్యవేక్షణకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11226, 99854 11220
99852 07026

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు బొగ్గరం హైస్కూల్ విద్యార్థి ఎంపిక


మద్దం శ్రీకాంత్

ఈపూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని బొగ్గరం హైస్కూల్ విద్యార్థి మద్దం శ్రీకాంత్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మీనగా రామారావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మచిలీపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 కబడ్డీ పోటీల్లో శ్రీకాంత్ ప్రతిభ కనబర్చాడన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీకాంత్ చండీగర్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను గ్రామ సర్పంచ్ హైమావతి రాఘవులు, ఎస్ఎంసీ చైర్మన్ మేకల వెంకట్రామయ్య, గ్రామ పెద్దలు నందూరు ఆంజనేయరాజు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

రేపు మండల పరిషత్ సమావేశం

యడ్లపాడు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హేమలతాదేవి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీపీ ఝాన్సీ దయాసాగర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

వినుకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి మహతి తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసులను సత్వరం పరిష్కరించుకోవాలని సూచించారు.


విద్యార్థి బసవ శివశంకర్‌ను అభినందిస్తున్న సెక్రటరీ, కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు

జాతీయ స్థాయి చాంపియన్‌షిప్‌కు వాగ్దేవి విద్యార్థి ఎంపిక

నరసరావుపేట టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి ధూపం బసవ శివశంకర్ జూనియర్ జాతీయస్థాయి జోన్ పెన్‌క్ సిలాట్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లా కొప్పల్ స్టేడియంలో అక్టోబరు 28న జరిగిన ఆంధ్ర జట్టులో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి మీట్‌కు ఎంపికవ్వడం జరిగిందన్నారు. ధూపం బసవ శివశంకర్‌ను సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పావం కృష్ణారావు, పీవీ అచ్యుతరావు, వీడీ రాయల ఆంజనేయులు అభినందించారు.

పాము కాటుతో టీడీపీ నేత మృతి

నాదెండ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనపర్రు గ్రామ టీడీపీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నరిశెట్టి చిన్నయ్య (55) పాము కాటుతో మృతి చెందాడు. సోమవారం సాయంత్రం బాల ఏసు దేవాలయ సమీపంలోని తన పొలానికి వెళ్ళాడు. ఆయనను పొలంలో పాము కాటు వేసింది. చికిత్స కోసం నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఆయన మృతికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, జీడీసీసీబీ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని టీడీపీ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, వజ్జె సింగయ్య, జయప్రసాదు, జరుగుల శ్రీనివాసరావు, జయరాజు, ఖాజా మొహిద్దీన్, అర్లయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

డాక్టర్ తన్నీరుకు డీడీగా పదోన్నతి

చిలకలూరిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా 9సంవత్సరాలుగా పనిచేస్తున్న డాక్టర్ తన్నీరు శ్రీనివాసరావుకు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతిపై గుంటూరుకు బదిలీ అయ్యారు. రాష్ట్రం మొత్తంలో చిలకలూరిపేట పశువైద్యశాలలో ఆపరేషన్ థియేటర్ ఆయన కృషితో ఏర్పాటయింది. ఈ సందర్భంగా చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల పశువైద్య సిబ్బంది అభినందన సభ ఇక్కడ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా డీడీ రామారావు, ఏడి డాక్టర్ రాధాకృష్ణయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో పశువైద్యులు రామ్మోహన్, దీప్తి, రవీంద్ర, సత్యనారాయణరెడ్డి, సాంబశివరెడ్డి, శ్రీలక్ష్మి, కలిషా, చంద్రశేఖర్, కబ్బిరెడ్డి పాల్గొన్నారు.


అమ్మకానికి తీసుకువచ్చిన వరిగడ్డి

భారమవుతున్న పశుపోషణ

● ట్రాక్టర్ వరిగడ్డి రూ.12వేలు
● భారీగా పెరిగిన వరిగడ్డి ధర

నరసరావుపేట రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వరిగడ్డి ధరలకు రెక్కలొచ్చాయి. పశువులకు గ్రాసం అందించడం భారంగా మారిందని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరిపొలాలు బురదగా మారడంతో తప్పని పరిస్థితుల్లో రైతులు ట్రాక్ మిషన్లతో వరికోతలు కోయిస్తున్నారు. ట్రాక్ మిషన్లతో కోస్తే ఎక్కువ శాతం వరిగడ్డి చిన్న చిన్న ముక్కలై మిషన్ చక్రాల కింద పడి బురదలో కూరుకుపోతోంది. ఈ కారణంగా వరిగడ్డి దొరకని పరిస్థితి నెలకొంది. పశుపోషకులు కారంపూడి, దాచేపల్లి, పిడుగురాళ్ళ, మిర్యాలగూడ తదితర గ్రామాలకు వెళ్లి అధిక ధరలకు వరిగడ్డి కొనుగోలు చేసి ట్రాక్టర్లతో తెచ్చుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ గడ్డి ఇంటికి వచ్చేసరికి రూ.12వేలు పైగా ఖర్చు అవుతోందని వాపోతున్నారు. గతంలో పశువులు మేపుకునేందుకు బీడుభూములు ఉండేవి కాని నేడు ఆయా భూములు అధిక శాతం ఆక్రమణలకు గురికావడంతో గ్రామాల్లో సైతం పశువులను మేతకు బయటకు తోలుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు పశువుల మేతకు ఎండుమేతపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో పశుపోషణ భారమై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రైతులకు మేలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ కరిముల్లా


కొండవీడులో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు, అధికారులు

యడ్లపాడు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉండటం వలనే రైతులకు మేలు జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ కరిముల్లా అన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని అధికారులు మండలంలోని కొండవీడులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరిముల్లా మాట్లాడుతూ సకాలంలో రైతులు పండించిన పంటలు సకాలంలో కొనుగోళ్ళు, మద్దతు ధరల అమలు సీఎం చంద్రబాబు వల్లే సాధ్యమైందన్నారు. నూతన సాగు విధానాలతో వ్యవసాయరంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న గట్టి పట్టుదలతో సీఎం ఉన్నారన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 15శాతం వృద్ధిరేటు సాధించాలనే లక్ష్యంలో భాగంగా రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు మద్దూరి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి పోపూరి వెంకయ్యలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, వివిధ పథకాలకు ప్రభుత్వ మద్దతు తదితర అంశాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి, మండల హార్టీకల్చర్ అధికారి శ్రీలక్ష్మిలు ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటల సాగువలన రైతులకు కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం సీఎం రైతులకు రాసిన లేఖలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పోపూరి రాఘవయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షుడు కనపర్తి లక్ష్మీప్రసాదు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పి.హనుమంతరావు, నాయకులు తోట నాని, టీడీపీ నాయకులు కాశీ రామారావు, షేక్ షఫీ, గంటా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ: మండలంలోని నరగాయపాలెంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖ ద్వారా అమలవుతున్న సేవలను వివరించారు. ఉద్యాన శాఖ వినుకొండ అధికారి నబీరసూల్ డ్రిప్, స్ప్రింకర్లు, పైపులకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, రైతులు సద్వినియోగించుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి జి.వరలక్ష్మి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు, ఏపీఎంఐపీ అధికారులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని పేరూరుపాడులో రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా ప్రతి రైతు వివరాలను సర్వే చేయటం జరుగుతుందని సచివాలయ సిబ్బంది మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గంగినేని రమణయ్య, కాసరగడ్డ హనుమంతరావు, కాట్ల వెంకటేశ్వర్లు, గుర్రం నరసింహారావు, జెడ్డా ఏడుకొండలు, రాచపల్లి కొండలు, కాట్ల గురునాథరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

● ఈపూరు: మండలంలోని బొమ్మరాజుపల్లిలో మంగళవారం రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రకృతి వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించడంతోపాటు భూమిని రక్షించుకోవాలంటే ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. కార్యక్రమంలో సైదియ్య, భాస్కరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● రొంపిచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రైతుల సంక్షేమం కోసం కట్టుబడిన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. మండలంలోని అన్నవరం, తుంగపాడు గ్రామాల్లో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు కుటుంబాలతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలతో రైతులకు మేలు చేకూరుస్తున్నామన్నారు. ఎరువులను రైతులకు సకాలంలో అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి నాయకులు పాల్గొన్నారు.


రైతన్నా మీకోసం కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మంగళవారం స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం మనందరినీ ఒక్కటి చేసిందన్నారు. 1960లో డొమినికన్ రిపబ్లిక్‌లో మిరాబల్ సోదరీమణులల త్యాగాన్ని గుర్తు చేసుంటూ 1999లో ఐక్యరాజ్యసమితి నవంబరు 25ను అంతర్జాతయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ దినోత్సవం హింసను గుర్తించడానికి, నిరోధించడానికి, బాధితులకు మద్దతు ఇవ్వడానికి ప్రేరేపిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్త్రీల అభివృద్ధికి, రక్షణకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో మిషన్ శక్తి, వన్‌స్టాప్ సెంటర్లు, 181 ఉమెన్ హెల్ప్‌లైన్ ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు


వేడుకల్లో పాల్గొన్న కళాశాల చైర్మన్, అధికారులు, విద్యార్థులు

ఎన్ఈసీలో ఘనంగా 77వ ఎన్‌సీసీ దినోత్సవం

నరసరావుపేట రూరల్, నవంబర్ 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో 77వ ఎన్‌సీసీ డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ మెట్టపల్లి వెంకటకోటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో 108మంది క్యాడెట్లు మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర ప్రదర్శనలతో తమ ప్రతిభను చూపించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు, కళాశాల ప్రముఖులు ఎన్‌సీసీ విలువలు, క్రమశిక్షణ, నాయకత్వం, జాతీయ సేవను ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకటకోటేశ్వరరావు కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మెట్టుపల్లి రమేష్‌బాబు ఎన్‌సీసీ అధికారి మేడికొండ రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరంలో వైద్య శిబిరం

రొంపిచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నవరంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ టీడీపీ నాయకులు పచ్చవ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కాటూరి మెడికల్ కళాశాలకు చెందిన వైద్యులు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. 250 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

యోగ శిక్షణ ప్రారంభం

నరసరావుపేట రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రావిపాడు రోడ్డులోని ప్యారడైజ్ కల్యాణ మండపంలో నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో 9వ ఉచిత యోగ శిక్షణ శిబిరం సోమవారం నుంచి ప్రారంభించినట్లు యోగ గురువు జల్లి శ్రీనివాసరావు తెలిపారు. మొదటి వారంలో 7రోజులు కొత్త వారు చేరేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతిరోజూ ఉదయం 5-7 గంటల వరకు నరసరావుపేట, రావిపాడు రోడ్డులోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో డాక్టర్ ఆతుకూరి వేంకటేశ్వరయోగి పర్యవేక్షణలో 28 రోజులు యోగ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు బోధక యోగాచార్యులు జల్లి శ్రీనివాసరావు, నందన యోగి సెల్ నెంబర్‌ను 92471 91553 సంప్రదించాలన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

రొంపిచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక జడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు జరిగింది. విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలన్నారు. ఫోన్‌లలో వచ్చే లింకుల జోలికి పోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలన్నారు.

మూడు రోజులు రైల్వే గేట్ మూసివేత

నరసరావుపేట రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గుంటూరు డివిజన్ దక్షిణ మధ్య రైల్వే, సాతులూరు- నరసరావుపేట స్టేషన్‌ల మధ్య కిమీ 40/15 వద్ద ఉన్న లెవల్ క్రాసింగ్ గేట్ నంబర్ 287 వద్ద అత్యవసర ట్రాక్ మరమ్మతు పనులు చేపట్టనుంది. నేటి ఉదయం 7:00 గంటల నుంచి నవంబర్ 28, 2025 సాయంత్రం 18:00 గంటల వరకు మూడు రోజులు మరమ్మతు కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు రైల్లే అధికారులు తెలిపారు. లెవల్ క్రాసింగ్ గేట్ 24 గంటలూ మూసివేయబడుతుందని. ఫలితంగా ఈ ప్రదేశంలో రహదారి ట్రాఫిక్ కదలికపై పూర్తి ఆంక్షలు విధించినట్లు అధికారులు తెలిపారు.

మద్యం షాపుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

రొంపిచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపాలెం, ఆరేపల్లి గ్రామాల్లోని మద్యం షాపులను ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల వద్ద ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరిగేలా చూడాలని తెలిపారు. ఆకస్మికంగా రెండు షాపులను తనిఖీచేశారు. మద్యం ధరలను నిర్ధారించేందుకు అక్కడ ఉన్న వారిని విచారించారు. నాటు సారా అక్రమంగా అమ్మినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. మాదకద్రవ్యాలు వినియోగిస్తున్న వారి సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న నలుగురి బైండోవర్

ఈపూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని విప్పర్ల, అన్నారం, సంతగుడిపాడు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను అక్రమ మద్యం కేసులో బైండోర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు.

అమరావతిలో రెవెన్యూ డివిజన్ లేకపోవటం బాధాకరం

● ఏబీపీపీ జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు

నరసరావుపేట రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని అమరావతి అని చెప్పుకుంటున్న అమరావతిలో రెవెన్యూ డివిజన్ లేకపోవడం బాధాకరంగా ఉందని అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతి 11సంవత్సరాల క్రితం ఏర్పాటైనా రెవెన్యూ డివిజన్ లేదని, రాజధాని రైతులు మహిళలు ప్రజలు అవసరాలకు గుంటూరుకు, అమరావతి టెంపుల్ టౌన్ రైతులు ప్రజలు నరసరావుపేటకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణం అమరావతిని కొత్త జిల్లా కేంద్రంగా ప్రకటించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జాస్తి వీరాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్షలో పలు విషయాలు వెల్లడయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకపోవడం బాధాకరం అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రుల కమిటీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి గతంలో వినతి పత్రాలు ఇచ్చానని తెలిపారు. తక్షణం ప్రభుత్వం అమరావతిని రెవెన్యూ డివిజన్‌గా, కొత్త జిల్లా కేంద్రంగా ప్రకటించి, ఇక్కడి ప్రజల మనోభావాలను గౌరవించాలని సీఎంకు, మంత్రుల కమిటీకి విజ్ఞప్తి చేశారు.

ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ పునఃనిర్మాణం


మరమ్మతులు చేస్తున్న ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్

వినుకొండ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ పునఃనిర్మాణానికి ఎట్టకేలకు అధికారులు శ్రీకారం చుట్టారు. పురాతన చరిత్ర కలిగిన ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌ను అధునాత వసతి సౌకర్యాలతో నూతన గెస్ట్‌హౌస్‌ను నిర్మించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. దీంతో ఆర్అండ్‌బీ డీఈ వెంకటేశ్వరరావు జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌తో పాటు సిబ్బంది నివాస గృహాల మరమ్మతుల కోసం సుమారు రూ.50లక్షల నిధులు కేటాయించి పనులు ప్రారంభించారు. దీనిపై పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


ఈపూరు కేజీబీవీ వసతి గృహం గోడలపై తొలగించిన మొక్కలు

వసతి గృహం గోడలపై మొక్కల తొలగింపు

ఈపూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇప్పుడు కేజీబీవీ వసతి గృహం గోడలపై మొలిచిన మొక్కలను మంగళవారం అధికారులు తొలగించారు. గోడలపై మొలిచిన మొక్కల కారణంగా ప్రమాదం పొంచి ఉందని ఆంధ్రజ్యోతిలో 'నిర్లక్ష్యం మానవుతోంది' అన్న కథనంపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. సమస్యను పరిష్కరించేందుకు కృషిచేసిన ఆంధ్రజ్యోతిని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం


శిథిలమైన విద్యుత్ స్తంభం

వినుకొండ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీ వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. కళాశాల పనిదినాల్లో నిత్యం వందలాది మంది జనాలతో రద్దీగా ఉండే రోడ్డులో విద్యుత్ స్తంభం కింది భాగంలో సిమెంటు పెచ్చులూడి, ఇనుప చువ్వలు తుప్పుపట్టి, నేలకొరిగేలా ఉంది. అధికారులు శిథిల విద్యుత్‌స్తంభం స్థానంలో కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


రోడ్డుకు చేస్తున్న మరమ్మతులు

చీరాల రోడ్డుకు మరమ్మతులు

చిలకలూరిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో కూమందిర్ సెంటర్ నుంచి పసుమర్రు వెళ్ళే చీరాల రోడ్డులో నరసింహస్వామి గుడి మలుపులో రోడ్డు కుంగిపోయి ట్రాఫిక్ సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఊరట లభించింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మరికపూడి ప్రసాద్ ఫిర్యాదుతో జాతీయ రహదారి ఉన్నత అధికారులు సమస్యపై దృష్టిపెట్టి మంగళవారం పూర్తి స్థాయిలో మరమ్మతులు చేశారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సాగర్‌బాబు

ఖేలో ఇండియా పోటీల్లో సంసిధ్ విద్యార్థుల ప్రతిభ

కనమర్లపూడి (శావల్యాపురం) నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇండియన్ అథ్లెటిక్స్ సంయుక్తంగా గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఈ నెల 24వ తేదీన నిర్వహించిన ఖేలో ఇండియా (అస్మిత అథ్లెటిక్స్ లీగ్)లో శావల్యాపురం మండలం కనమర్లపూడి సమీపంలోని సంసిధ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సాగర్ బాబు మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని హంసవర్ధిత అండర్-16 బాలికల విభాగంలో 600మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ స్థానాన్ని, లాంగ్‌జంప్‌లో తృతీయస్థానాన్ని సాధించినట్లు తెలిపారు. 6వ తరగతి విద్యార్థిని ప్రవస్తి ట్రైథ్లెటిక్స్ సీ-విభాగంలో 1270 పాయింట్లతో తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. బాలబాలికలు భవిష్యత్తులోనూ రాణించి తల్లిదండ్రులకు, స్వగ్రామానికి, పాఠశాలకు మంచి పేరుప్రఖ్యాతులు తేవాలన్నారు. విద్యార్థినులను, వారికి శిక్షణనిచ్చిన పీఈటీ నాగరాజుని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.


కుంగ్‌ఫూ, కరాటే టోర్నమెంట్‌లో విజేతలైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిలకలూరిపేట విద్యార్థులకు బంగారు పతకాలు

చిలకలూరిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో జరిగిన జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే టోర్నమెంట్‌లో పట్టణానికి చెందిన న్యూ షావలెన్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు కటా విభాగంలో బంగారు పతకాలు సాధించారు. కటా సబ్ జూనియర్ విభాగంలో వైభవ్, శశాంక్, షణ్ముఖ, జూనియర్ విభాగంలో సమీర్, అష్రాఫ్, అఖిల్‌లు ప్రతిభ చూపి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సీఆర్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు సాదినేని హనుమంతరావు, నర్రా కాళిదాసు పాల్గొని విజేతలను, శిక్షణ ఇచ్చిన మాస్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా అకాడమీ మాస్టర్ బత్తుల విక్రమ్ మాట్లాడుతూ పట్టణంలో గత 10 సంవత్సరాలుగా స్థానిక సీఆర్ క్లబ్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఉదయం 6 నుంచి 7 గంటల వరకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాస్టర్ యద్ద సురేష్, ఇన్‌స్ట్రక్టర్ షేక్ రబ్బానీ పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుపై అధికారుల విచారణ

నాదెండ్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరుమామిళ్లలో త్రికోటేశ్వరస్వామి దేవాలయ పూజారిగా పనిచేస్తున్న కోట భరత్ కుమార్‌కు ప్రభుత్వం వారు ఇచ్చే గౌరవ వేతనం అందటం లేదని జిల్లా కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు మంగళవారం విచారణ జరిపారు. దేవదాయ శాఖ ఈవో వెంకటేశ్వరరెడ్డి దేవాలయ ప్రాంగణంలో పలువురిని విచారించారు. పూజారికి అందాల్సిన రూ.10వేల గౌరవ వేతనం కొల్లిపర పాపారావు అకౌంట్‌కు జమ కావటంపై ఫిర్యాదుచేసిన హరికృష్ణను విచారించారు. అదేవిధంగా భరత్‌కుమార్‌తో పాటు ఆయాగా పనిచేస్తున్న మరికరి నుంచి స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. అదేవిధంగా కొల్లిపర సాంబశివరావు, చిన్న శ్రీనులతో పాటు గ్రామానికి చెందిన పలువురిని విచారించారు. ఈ విషయమై విచారణ అధికారి వెంకటేశ్వర్లరెడ్డిని వివరణ కోరగా అన్ని సక్రమంగానే జరుగుతున్నాయని తమ విచారణలో తేలిందన్నారు.